
2వ పేజీలో..

## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 16,460 కేసుల పరిష్కారం

### ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ, ప్రభాతవార్త
జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్క రించడానికి నిన్న శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నింది తులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్‌లో 16,460 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసుల ను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కానిస్టే బుళ్లను ఎస్పీ అభినందించారు.


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 16, జూన్ 2025 | 16 పేజీలు









## ప్రయివేట్‌లో.. ఫీజులుం

**సూర్యాపేట ప్రభాతవార్త:** విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆకర్షిస్తూ వారిని పాఠశాలలకు రప్పించేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారు. తీరా తమ పిల్లలను ప్రయివేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు తీసుకుని వెళ్లగా అక్కడ నర్సరీ నుంచి మొదలుకొని పదో తరగతి వరకు ఒక్కో తరగతికి ఒక్కో రేటు ఫిక్స్ చేసి డొనేషన్లు వసూలు చేస్తున్నారు.

సీటు కోసం ఎవరితో పైరవీ చేయించినా తగ్గేదేలే అంటూ డొనేషన్లు చెల్లిస్తేనే పాఠశాలలో సీటు కేటాయిస్తున్నారు. ఈ విషయమై అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. జిల్లా కేంద్రాల్లో గల దాదాపు అన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, స్కూళ్లలో తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి మరీ వసూళ్లు చేస్తున్నాయి. అయినా విద్యాశాఖ చూసి చూడనట్టుగా వ్యవహరించడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుంది.

2 లో..

- ప్రైవేట్ పాఠశాలలు అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్మకాలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు శూన్యం
- అక్రమంగా నడుపుతున్న పాఠశాలలను సీజ్ చేయాలని.. విద్యార్థి సంఘాలు డిమాండ్



**అన్నదాతల ఆశలు అడియాశలేనా!**

**కోట్లలో పేరుకుపోయిన బకాయి నిధులు**

2 లో..

## రైతు భరోసా నిధులను వదులుకోవాల్సిందేనా..!

భువనగిరి, ప్రభాతవార్త
రైతు సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్రభుత్వం ప్రవేశపెట్టిన ఖిరైతు భరోసాఖి పథకం, యాదాద్రి జిల్లాలో కేవలం కొంతమంది రైతులకే పరిమిత మైందన్న ఆవేదనలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నిధులు మంజూరయ్యే రైతుల ఎంపిప్రక్రియపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. మండలాల వారీగా వేలాది మంది అర్హులైన రైతులుపథకం పరిధికి వెలుపల మిగిలిపోవడంతో రైతులలోఅసంతృప్తి జ్వాలలు చెలరేగుతున్నాయి. ఎన్నికల ముందు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుబంధు స్థానంలో రైతు భరోసా పథకాన్ని తీసుకొచ్చి ఎకరాకు 7500 చొప్పున రైతు భరోసా నిధులను ప్రతి సీజన్ కు ముందే పంపిణీ చేయడం జరుగుతుందని ఇచ్చిన హామీ నెరవేరకపోవడంమే కాకుండా అసంపూర్తిగా నిధులను రైతుల ఖాతాలో జమ చేయడంతో అన్నదాతల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది ఇది ఇలా ఉండగా నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26ను రైతు భరోసా నిధులకు పచ్చ జెండా ఊపింది .గత ప్రభుత్వ హాయంలో ఎకరాకు 5000 చొప్పున రైతుబంధు నిధులను జమ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని 6 వేలకు పెంచి రైతు భరోసా పథకానికి పచ్చ జెండా ఊపింది. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని 325 రెవెన్యూ గ్రామాల పరిధిలోఇప్పటివరకు రైతు భరోసానిధుల కింద 1,88,526 మంది రైతుల గాను రూ.174.11 నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా తొలత ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోపైలట్ గ్రామాల కింద ఎంపిక అయిన రైతులఖాతాలో జనవరి 26 భరోసా నిధులనువిడుదల చేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లా పరిధిలో 82వేల 496 మంది రైతుల ఖాతాల్లో రూ.110.92కోట్లు జమ



## ఆర్యవైశ్య సేవా స్ఫూర్తి సమస్త లోకానికి .. ఆదర్శం

- ఆర్యవైశ్యులు అని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి
- ఆర్యవైశ్యులకు మంత్రి ఉత్తం నేను ఎంతో రుణపడి ఉంటాం
- ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా
- గత 30 ఏళ్లుగా మా దంపతులకు ఆర్యవైశ్యులతో అనుబంధం విడదీయలేనిది
- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
- గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవం

కోదాడ, జూన్ 15, ప్రభాతవార్త
ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో నిలవాలని కోదాడ ఎమ్మె ల్యే పద్మావతి ఉత్తం అన్నారు.

2 లో..




## గ్రామాల్లో.. స్థానిక సందడి

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) :** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారా అని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొంటూ ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు వాయిదా వేశారు. ఇక మాత్రం ప్రభుత్వము ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సమాయత్తమవుతుంది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఈ నెలాఖరులో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జూలై నెలాఖరులో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడంతో గ్రామాల్లో స్థానిక సందడి

కొంతకాలంగా వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. పోటీ చేయాలనుకున్న ఆశావాహులు ఎప్పటినుంచో ప్రజలతో మమేకమవుతూ పలు కార్యక్రమాల్లో

2 లో..

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1781 గ్రామపంచాయతీలు
- కొత్తగా ఏర్పడ్డ పంచాయతీలకు సైతం ఎన్నికలు
- ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్లు సిద్ధం
- క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాల ప్రచారానికి కాంగ్రెస్ కార్యాచరణ
- ఎన్నికలకు సిద్ధమవుతున్న ఆశావాహులు
- బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిగేనా?

## గ్రామాల్లో స్థానిక సందడి

### (మొదటి పేజీ తరువాయి..)

పాలుపంచుకుంటూ క్షేత్రస్థాయిలో తమ వంతు రాజకీయపరమైన వ్యూహాన్ని రూపొందించుకొని ముందుకు సాగుతున్నారు. పిలిచిందే తడువుగా వివిధ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజలకు దగ్గరవుతున్నారు. 2024 జనవరి 31న గ్రామ పంచాయతీలకు పదవీకాలం ముగిసింది. అదే సంవత్సరం ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులకు బ్రేక్ పడింది. దీంతో ఎన్నికలు నిర్వహించక తప్పడం లేదు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించేందుకు సమాయత్తమవుతుంది. ఇప్పటికే ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్లు తదితర ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఏ క్షణాన నోటిఫికేషన్ వెలువడిన ఎన్నికల నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది. రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్, ఎన్నికల సిబ్బందిని కూడా నియమించారు. శిక్షణ కూడా ఇవ్వటం జరిగింది. ఎన్నికలు వాయిదా పడడంతో ప్రక్రియ అంత నిలిచిపోయింది. ప్రభుత్వ ప్రకటనతో రెండు రోజులుగా తిరిగి ఎన్నికల సందడి ఆరంభమైంది. ఎక్కడ చూసినా ఎన్నికల విషయానికి సంబంధించి చర్చ కొనసాగుతుంది. నలుగురు కూడిన చోట ఎన్నికల మాటలే వినిపిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1781 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయితీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాలలో ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 73 మండలాలు ఉన్నాయి. 716 ఎంపీటీసీలు, 73 జెడ్పిటిసిల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీల తర్వాత మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం కనిపిస్తుంది. బీసీలకు 42!! రిజర్వేషన్లు అమలు చేసే విషయమై కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి నేటికీ ఇవ్వలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు జరుగుతాయా అనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. సుదీర్ఘ పోరాటాలు గ్రహించి వివిధ పార్టీల లో బీసీలు ఐక్యంగా ఉద్యమించి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు కృషి చేశారు. రాష్ట్ర శాసనసభలో బిల్లును ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపారు. అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన కూడా చేపట్టారు. కానీ నేటికీ కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయా అనేది సందేహంగానే ఉంది. బీసీలు మాత్రం తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తిరిగి మరో ఐదు సంవత్సరాలు దాకా అవకాశం ఉండదని వారంటున్నారు. లేనిపక్షంలో తమ సత్తా ఏమిటో స్థానిక సంస్థలు ఎన్నికల్లో చూపిస్తామని హెచ్చరిస్తున్నారు. ఏమి జరుగుతుందో వేచి చూడాలి. ప్రధానంగా కాంగ్రెస్ ఎన్నికల్లో మెజార్టీ సర్పంచులను గెలుచుకొని అగ్ర భాగాన నిలవాలని పార్టీ ఆధిపత్యాన్ని చాటుకోవాలని ప్రయత్నిస్తుంది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పుస్తకంగా ప్రచారం చేసి ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ శ్రేణులు ప్రయత్నిస్తున్నాయి. ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలతో పాటు రాజీవ్ యువ వికాస పథకము తదితరు అంశాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. సన్న బియ్యం పంపిణీ, 500 రూపాయల బోనస్, రుణమాఫీ తదితర అంశాలను కూడా ప్రజలకు వివరించి ఎన్నికల్లో గెలుపుకు కృషి చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు వామపక్షాలు, టిఆర్ఎస్, బిజెపిలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో గెలుపొందేందుకు ఇప్పటినుంచి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అనిచోట్ల పోటీ చేయాలని భారత రాష్ట్ర సమితి, బిజెపి పార్టీలు నిర్ణయించుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు భారత రాష్ట్ర సమితి సిద్ధమవుతుండగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియపరచి ఎన్నికలలో లబ్ధి పొందేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది. ఎన్నికల్లో వామపక్షాలు ఒంటరిగా పోటీ చేస్తాయా కాంగ్రెస్తో కలిసి పని చేస్తాయా అనేది నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. అధికార పార్టీ మాత్రం గెలుపే లక్ష్యంగా స్థానిక పోరుకు సిద్ధమవుతుంది. పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తుంది. అధిక స్థానాలను గెలిపించిన నేతలకు గుర్తింపు ఇవ్వనుంది. మిగిలిపోయిన మండల, జిల్లా కాంగ్రెస్ కమిటీలను నియమించేందుకు నిర్ణయించారు. ఈనెల 17 లోపు పదవులకు పేర్లు స్వీకరించాలని ఏఐసీసీ పీసీసీకి సూచించింది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు గ్రామాల్లో నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. అన్ని నియోజకవర్గాలలో ఐక్యతతో పనిచేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అధిష్టానం సూచించింది. విభేదాలను పక్కకు పెట్టి పనిచేయాలని పేర్కొంది. పార్టీ పరిస్థితులపై నియమించిన పరిశీలకుల ద్వారా ఏఐసీసీ నివేదికలు తెప్పించుకొని పరిశీలిస్తుంది. పార్టీ ఇన్చార్జులు, జిల్లా మంత్రులు, జిల్లాల ఇన్చార్జి మంత్రులు ప్రత్యేక శ్రద్ధ చూపి పార్టీ శ్రేణులకు సూచనలు సలహాలు అందజేసి ఎన్నికలకు సమయత్వం చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశించింది. బిజెపి, బిఆర్ఎస్ లను ఎన్నికల్లో మట్టి కనిపించేలా చూడాలని సూచించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇద్దరూ సీనియర్ మంత్రులు ఉన్నారు. ఇద్దరూ లోక్సభ సభ్యులు ఉన్నారు. వీరంతా తమ వంతు బాధ్యతలను నిర్వహించి ఎన్నికల్లో పార్టీ ఎక్కువ స్థానాల్లో నెగ్గేలా చూడాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. ఈలోపే నామినేటెడ్ పదవులను కూడా భర్తీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాల స్థాయిలో ఏ ఏ నామినేటెడ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి ఎవరు ఆశిస్తున్నారు వివరాలను సేకరిస్తుంది. గ్రామాల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి ఈ పదవులను కట్టబెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పార్టీ శ్రేణుల్లో ఎక్కడ కూడా నిరాశ రాకుండా ఉండేందుకు చూస్తున్నారు. గత ప్రభుత్వము గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వము గుర్తించి ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 10 లక్షల వరకు బిల్లులకు సంబంధించి నిధులు మంజూరు చేసింది. గ్రామాల్లో వ్యతిరేకత లేకుండా ఉండేందుకుగాను పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తుంది. మిగిలిన బిల్లులు కూడా ఇచ్చేందుకు ప్రభుత్వము ప్రయత్నిస్తుంది. ప్రభుత్వ పథకాల అమలులో ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దుకొని ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ఉండేలా చర్యలు రైతు భరోసా విషయంలో కొంత వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. అదేవిధంగా రాజీవ్ యువ వికాస పథకం తాత్కాలికంగా నిలిపివేశారు. గృహ జ్యోతి విషయంలో కూడా కొంత వ్యతిరేకత వచ్చింది. వీటన్నిటిని సరిదిద్దుకొని పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్న పార్టీల విమర్శలను తిప్పి కొట్టాలని, ఎండగట్టాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీ శ్రేణులకు, మంత్రులు, ఎమ్మెల్యేలకు సూచించింది. దీంతో ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సిద్ధమవుతున్నారు.

## ఫీజులుం

### (మొదటి పేజీ తరువాయి..)

**విద్యా హక్కు చట్టానికి తూట్లు...**

విద్యాహక్కు చట్టానికి ప్రైవేటు విద్యాసంస్థలు, కార్పొరేట్ పాఠశాలలు తూట్లు పొడుస్తున్నాయి. చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో డొనేషన్లు, ఫీజుల వసూళ్ల నియంత్రణ కు నియమనిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేసిన కమిటీ సమ్మతితోనే ఫీజులు వసూళ్లు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ ఇది ఏ పాఠశాలలోనూ అమలు కావడం లేదనేది జగమెరిగిన సత్యం. ఈ కమిటీ ఉంటే ఎలా పడితే అలా ఫీజులు, డొనేషన్లు వసూలు చేయ రాదనే ఉద్దేశంతో అసలు ఈ కమిటీ ఊసే కనిపించడం లేదు. నిర్దేశించిన డొనేషన్లు కచ్చితంగా తీసుకుంటూ తల్లిదండ్రులను ఆర్థికంగా నష్టాలకు గురిచేస్తున్నారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పై విమర్శలు వస్తున్నాయి.

**యధేచ్ఛగా పుస్తకాలు, టై బెల్టుల విక్రయాలు..**

ప్రైవేటు విద్యాసంస్థలు తమ పాఠశాలలను బుక్ స్టోర్ కేంద్రాలుగా మార్చి తమ దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నాయి. పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కుల అమ్మకాలు జరుపుతున్నారు. ఏకంగా మరికొన్ని పాఠశాలలు అయితే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాటు టైబెల్టులు, డ్రెస్సులు, షూస్ కూడా విక్రయిస్తున్నారు. అధికారులకు విషయం పొక్కకుండా ఉండేందుకు తల్లిదండ్రుల వద్ద సంబంధిత పాఠ్య, నోట్ పుస్తకాలతో పాటు టైబెల్టులకు డబ్బులు తీసుకుని వారి ఇళ్లకు పార్శిల్ పంపిస్తున్నారు. మరి కొన్ని పాఠశాలలు బుక్ స్టోర్లను కేంద్రాలుగా చేసుకొని తమ పుస్తకాల అమ్మకం దందాను కొనసాగిస్తున్నాయి. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, ఇతర సామగ్రి అమ్మకాలు జరపకూడదు.

ఈ నిబంధనలు తమకు భారీ నష్టాన్ని మిగులుతాయని భావించిన ప్రైవేట్ విద్యాసంస్థల యాజమానులు కొత్త డ్రామాకు తెరలేపారు. తమ పాఠశాలలో విక్రయాలు జరిపితే అధికారులతో పాటు విద్యార్థి సంఘాలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వారి దందాకు మధ్య వర్థులుగా బుక్ స్టోర్లను చేర్చుకొని తమ వ్యాపారాన్ని సాఫీగా సాగిస్తున్నారు.

అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు తమకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న దుకాణాల్లోనే పుస్తకాలు, ఇతర సామాగ్రి కొనుగోలు చేయాలని హుకుం జారీ చేస్తున్నట్లు తెలిసింది. తాము సూచించిన దుకాణాల్లో కాకుండా వేరే దుకాణాల్లో పుస్తకాలు కొనుగోలు చేస్తే, అవి చెల్లుబాటు కావని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమానులు చెబుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

**నిలువు దోపిడీ చేస్తున్న పాఠశాలలు**

తమ పిల్లలకు ఉన్నతమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ఉన్నదానికి మించి అప్పులు చేసి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. దీంతో డొనేషన్లు, రక రకాల ఫీజులతో తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు.

**పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి..: విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు. బొమ్మగాని వినయ్ గౌడ్.**

అడ్డగోలుగా డొనేషన్లు వసూలు చేయడంతో పాటు పాఠ్యపుస్తకాలు, టై బెల్టులు విక్రయిస్తున్న ప్రయివేటు పాఠశాల పై విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. ఈ విషయమై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలి.

**నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు : , కె . అశోక్ జిల్లా విద్యాశాఖ అధికారి.**

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ప్రైవేటు పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల వద్ద నుంచి డొనేషన్లు వసూలు చేయడం, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, టై బెల్టులతో పాటు ఇతర సామాగ్రిని విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం.

## ఆర్యవైశ్య సేవా స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శం

### (మొదటి పేజీ తరువాయి..)

ఆదివారం స్థానిక గుడు గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మంత్రి ఉత్తం తోపాటు తనకు ఆర్యవైశ్య సంఘాలతో విడదీయని అనుబంధం ఉందని ఆత్మీయ భావాన్ని వ్యక్తం చేశారు. తమ ఇంటి ఆడబిడ్డగా తనను ఆదరిస్తున్నారన్నారు. ఆర్యవైశ్య సేవ స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శమని కొనియాడారు. ఆర్యవైశ్యుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చున్నారు. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. వాసవి మాత ఆశీర్వాదంతో అతి త్వరలో భవన నిర్మాణానికి పనులు ప్రారంభమవుతాయన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రంలోనే అత్యంత బలమైన సంఘం అన్నారు. సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం సామాజిక సేవ రంగంలో అగ్రస్థానంలో నిలిచి రాష్ట్రంలో పేరుగాంచాలని, నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా విభాగం మరింత చైతన్యవంతంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభ పక్షాన ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ మ్నారాయణ మాట్లాడుతూ కోదాడ వైశ్యులు రాజకీయ చైతన్యంలో అగ్రస్థానంలో ఉంటారని కొనియాడారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహకారం అందిస్తానన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీ మ్కాంత్ తో పాటు కార్య వర్గానికి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీ మ్నారాయణ, మహిళా విభాగంలో ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలుగా గరినే ఉమామహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి మ్, కోశాధికారిగా వెంకటలక్ష్మి మ్ తోపాటు కార్యవర్గాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, జిల్లా రాజకీయ విభాగ చైర్మన్ కక్కిరిని శ్రీనివాస్ మీడియా విభాగ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు ఎన్నారై విభాగం చైర్మన్ ఇరుకుల చెన్నకేశవరావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు లచే ఇరుకుల్ల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా బొమ్మిడి అశోక్, ప్రధాన కార్యదర్శిగా చల్ల అశోక్, కోశాధికారిగా స్వామి గణేష్ , ఉపాధ్యక్షులుగా డాక్టర్ భరత్ చంద్ర, ఇమ్మడి అనంత చక్రవర్తి, భరత్ ,సాయి, ప్రవీణ్ లచే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరే లక్ష మ్ణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథులను, నూతన కార్యవర్గ సభ్యులను, ఆర్యవైశ్య పెద్దలను ఘనంగా సన్మానించారు. కాగా జిల్లా ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్యులు తరలివచ్చారు. సభా ప్రాంగణం ఆర్యవైశ్య సోదరులతో మహిళలతో సందడిగా మారింది. జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘ నాయకులు అవోపా బాధ్యులు వాసవి క్లబ్స్ బాధ్యులు , జిల్లా లోని వివిధ మండలాల, గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా నిధులను వదులుకోవాల్సిందేనా..!

చేసింది.యాదాద్రి భువనగిరి జిల్లాలో 17,578 మందిరైతులకు 26.95 కోట్లు 17 మండలాల్లో పరిధిలో పై లెట్ గ్రామాలుగా ఎంపిక చేసిన రైతుఖాతాలో నిధులను జమ చేశారు. అదే నల్లగొంజిల్లాలో 31 మండలాల పరిధిలో 35568మంది రైతులకు గాను 46.93 కోట్ల నిధులురైతు భరోసా స్కీం కింద రైతుల ఖాతాలో జమఅయ్యాయి . సూర్యాపేట జిల్లాలోమండలాల పరిధిలో 29352 మంది రైతులకుగాను 37.84 కోట్ల నిధులు రైతు భరోసా స్కీంకింద రైతుల ఖాతాలో జమ అయ్యాయి.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 71 మండలాపరిధిలోని 71 రెవిన్యూ గ్రామాల్లో రైతు భరోసానిధులను ప్రభుత్వం విడుదల చేసిందివాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 318గ్రామాల్లో 20వేల2 27 ఎకరాల్లో సాగుకుయోగ్యం కానీ భూములు ఉన్నట్లు జిల్లా అధికారులు ఇటీవల చేసిన సర్వేలో గుర్తించారు. కాగా యాసిన్ సీజన్లో 281,464 మంది రైతులకు 322.32 కోట్ల నిధులను రైతు భరోసా కింద జమ చేయాల్సి ఉన్నట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. అయినా అదును దాటి సీజన్ ముగిసినా నేటికీ యాదాద్రి భువనగిరి జిల్లా లో అసంపూర్తిగానే భరోసాన్నిధులను రైతుల ఖాతాలో జమ చేసింది ఇప్పటివరకు కేవలం 174.11 కోట్ల నిధులను మాత్రమే జమ చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ గ్రామాలుగా ఎంపికైన రెవెన్యూ గ్రామాల్లో ఎటువంటి కుదింపులు లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలను ఎన్ని ఎకరాల భూములు ఉంటే అంత మొత్తంలో ఎకరాకు 6000 చొప్పున రైతు భరోసా నిధులను జమ చేసింది. అదే మిగిలిన గ్రామాల్లోని రైతులకు రైతు భరో సన్నిధిలో జమ చేయడానికి అవుతున్నాయి. వాస్తవంగా ఇప్పటివరకు జిల్లాలో కేవలం 5 ఎకరాల లోపు విస్తీర్ణం కలిగిన రైతులకే రైతు భరోసా నిధులు జమ అయినట్లు తెలుస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,71 590 మంది రైతులు ఉండగా అందులో రెండు లక్షల 49 వేల ముగ్గురు రైతులు 5 ఎకరాల లోపు ,19,950 మంది రైతులు ఐదు నుంచి పది ఎకరాల లోపు, 2629 మంది రైతులు 10 ఎకరాల పైన భూములు ఉన్నట్లు గత సంవత్సరం జూలై మొదటి వారంలో క్షేత్రస్థాయిలో అధికారులు గుర్తించిన సర్వేలో వెల్లడైంది నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు వేదికలు నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో పెండింగ్ రైతు భరోసనిధులపై క్లారిటీ ఇవ్వడంతో పాటు సీజనకు ముందే వానకాలం పెట్టుబడి సాయం జమ చేస్తుందని క్షేత్రస్థాయిలోని అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు

# ప్రజలకు అండ సిపిఐ జెండా..
# ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

పెద్దవూర జనవరి 15 ప్రభాతవార్త

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా ప్రజలకు అండగా సిపిఐ జెండా నిలబడి పోరాడుతుందని నల్లగొండ జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు.ఆదివారం పెద్దవూర మండలం పులిచర్ల గ్రామంలోని సిపిఐ పెద్దవూర మండల కార్యదర్శి గడ్డంపల్లి. బీక్షం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సీపీఐ మండల మహాసభలో శాసన మండల సభ్యులు నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా, ప్రజా సమస్యలే అజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని, దున్నేవాడికి భూమి కావాలని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ సిపిఐ అన్నారు. పండించిన పంట కు గిట్టుబాటు ధర, ఎరువులు విత్తనాలు సబ్సిడీ మీద ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా




కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు.నకిలీ విత్తనాలు అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బీక్షం రెడ్డి, సిపిఐ పెద్దవూర మండల కార్యదర్శి గడ్డంపల్లి బిక్షం రెడ్డి, సిపిఐ పెద్దవూర సీనియర్ నాయకులు పొదిల నరసింహ, గుర్రంపోడు మండల కార్యదర్శి లక్ష్మీపతి, సిపిఐ పెద్దవూర మండల సహాయ కార్యదర్శి రొయ్య రాములు,శోభన్ బాబు,నాగర్జున,జయప్రకాశ్ రెడ్డి, విజయానంద్ రెడ్డి, సిపిఐ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# తిప్పర్తిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం

బద్దం సుధీర్



తిప్పర్తి జూన్ 15 ప్రభాత వార్త తిప్పర్తి మండల కేంద్రంలోని వివిధ కాలనీలో ఎస్సీ కాలనీ, తిప్పలమ్మ గూడెం, సైదిబవిగూడెం, చిన్నాయిగూడెం, నూకలవారి గూడెం, మాజిద్ బజార్, రామా లయం విధి కాలనీ లలో యువజన కాంగ్రెస్ తిప్పర్తి మండల అధ్యక్షులు బద్దం సుధీర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో హౌసింగ్ తిని జ్యోతి రెడ్డి , గ్రామపంచాయితీ సెక్రటరి నరసింహ స్వామి గార్లతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, మాజీ సర్పంచ్ జాకటి మోష, మాజీ వార్డుసభ్యులు వంగూరి గిరి, జాకటి భాస్కర్, సోమరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీను, కుక్కల రమేష్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, గోలి జగన్ రెడ్డి మరియు వివిధ కాలనీల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సాగర్ సందర్శకులు దాసి చిత్రకళా నిలయాన్ని సందర్శించేలా కృషి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 15



నాగార్జునసాగర్ అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను సందర్శించే పర్యాటకులు బుద్ధవనం, నాగార్జున కొండ,నాగార్జునసాగర్ డ్యాం లాంటి పర్యటక ప్రాంతాలతో పాటు దాసి సుదర్శన్ స్మారక చిత్రకళా నిలయాన్ని సందర్శించే విధంగా అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ గాయకుడు కవి నకిరేకల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య అన్నారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని దాసి సుదర్శన్ స్మారక చిత్రకళ నిలయంలో ఆదివారం మహాకవి శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ సాహిత్యం సమకాలీనత అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా అహ్మదా బాద్ విమాన ప్రమాదంలో అసువులు బాసిన వారికి నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహాకవి గురజాడ భావా జాలాన్ని, భాషా జాలాని,సాహిత్యాన్ని ముందు తరం వారికి తెలియ చేయడానికి వచ్చిన గొప్ప కవి శ్రీశ్రీ అని అన్నారు కమ్యూనిజం భావాలతో కమ్యూనిజం భావాలతో వచ్చే కవిత ఐనా, కళా యినా,చిత్రకళ అయిన భావితరాలకు ఎర్రజెండాల రెపరెపలాడుతూ ఉంటుందన్నారు.. అనంతరం మహాకవి శ్రీశ్రీ రాసిన మహాప్రస్థానం శ్రీశ్రీ సొంత దస్తూరి తో కార్టూన్లతో ఉన్నటువంటి గొప్ప పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు వ్యక్తులు మాట్లాడుతూ మహాకవి శ్రీశ్రీ గురించి ఆయన కవితల గురించి తెలియజేస్తూ దానితోపాటు దాసి సుదర్శన్ తో తమకున్న పరిచయాన్ని స్నేహాన్ని నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్టూనిస్ట్ నరసింహ, ప్రభాకర్ కస్తూరి, రామలింగయ్య, రామ్మోహన్ రాజు,తిరుమల, స్వతంత్ర, కిరణ్మయ్,పాండు, మున్నా బాయ్,జగన్మోహన్ బాలేశ్వర్, తదితరులు పాల్గొన్నారు

# కరపత్రాలను ఆవిష్కరించిన కెవిపిఎస్ నాయకులు

చిట్యాల, జూన్ 15, ప్రభాతవార్త

కెవిపిఎస్ నల్లగొండ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం కెవిపిఎస్ కరపత్రాలను ఆయన విడుదల చేశారు. జిల్లా స్థాయి క్లాసులకు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ స్కై లాబ్ బాబు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను,పాలడుగు నాగార్జున తదితర నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, బరాల యాదగిరి, పాలు రమేష్, బీంపాక నర్సింహా, బోడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికే ప్రాధాన్యం

### త్వరలోనే కొండేటికి శ్రమకి తగిన ఫలితం
### కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి
### టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్యకు ఘన సన్మానం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 15 : కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతిఒక్కరికీ తగిన ప్రాధాన్యముంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సీఎల్పీ మాజీ నాయకుడు కుందూరు జానారెడ్డి అన్నారు. కొండేటి మల్లయ్యను కాంగ్రెస్ అధిష్టానం టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా, నాగార్జున సాగర్ లోని జానారెడ్డి నివాసంలో గజమాలతో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొండేటి మల్లయ్య మొదటి నుంచి కష్టపడ్డారని, ఆయన శ్రమకు తగిన ఫలితం త్వరలోనే లభిస్తుందని



చెప్పారు. తెంగాణ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ఆయనతో పాటు దళిత, విద్యార్థి, యూత్, కార్మిక సంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని శాలవా పూలమాలలతో కొండేటి మల్లయ్యను ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలంపల్లి జానయ్య, కాటేపల్లి వెంకన్న, మాడుగుల పల్లి ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ నకిరేకంటి సైదులు, కొండ భాస్కర్, కొండేటి శంకర్, తక్కెల్లపల్లి సైదులు, బూడిద విజయ్, ఎడవెల్లి విజయ్, వెంకటయ్య, నగేశ్, గార్లపాటి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# యువత రక్తదానానికి ముందుకు రావాలి:

### మాజీ సిఎల్ పి నేత జానారెడ్డి



హాలియా, ప్రభాతవార్త, జూన్ 14: యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని మాజీ సి ఎల్ పి నేత కుందూరు రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హాలియా మున్సిపాలిటీలోని శ్రీ సుమంగళి ఫంక్షన్ హాల్లో అమీర్ అలీ ఫౌండేషన్ అధ్యక్షులు అమీర్ అలీ ఆధ్వర్యంలో తలసేమియా, సికెల్ సెల్ అనీమియా వ్యాధి పిల్లల కోసం ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరాన్ని ప్రముఖ వ్యాపార, సామాజిక వేత్త, సినీహీరో సోనూసూద్ అనుచరులు కందకట్ల సిద్దురెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ మహా రక్తదాన శిబిరంలో దాదాపు 50 మందికిపైగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమీర్ అలీ ఫౌండేషన్ చేస్తున్న పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు గమనిస్తున్నామని, వారి కార్యక్రమాలు నేటి యువతకు ఆదర్శనీయంగా ఉన్నాయన్నారు. యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రముఖ వ్యాపార, సామాజిక వేత్త సిద్దురెడ్డి మాట్లాడుతూ అమీర్ అలీ ఫౌండేషన్ చేస్తున్న నిస్వార్థ సేవా కార్యక్రమాలు చూసి వారితో మాట్లాడి తన మద్దతు తెలుపుతూ వారికి ఇంకా చేయూతనిచ్చి ముందుకు నడిపించేందుకు సిద్ధమయ్యాననీ, యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. అలాగే అమీర్ అలీ ఒక శ్రామిక జీవిగా ఉంటూ తన సంపాదన నుండి దాదాపు 30!! సంపాదనను సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయడం అనేది గొప్పవిషయమని, నేటి యువతకు అమీర్ అలీ ఆదర్శనీయుడని అన్నారు. రక్తదానానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ హీరో ఇంద్రసేనా, జనయేత్రి సంస్థ చైర్మన్,డా. మునీర్ అహ్మద్ షరీఫ్ పీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, రాజా రమేష్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్, షేక్ అన్వరుద్దీన్, మహమ్మద్ బాబుద్దీన్, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపిటిసి పులిమాల కృష్ణారావు జన్మదిన వేడుకలు

పెద్దవూర జూన్ 15 ప్రభాతవార్త



పెద్దవూర మండల కేంద్రంలో పెద్దవూర మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, తాజా మాజీ ఎంపీటీసీ కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా మహిళలకి, వృద్ధులకు,చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయితగోని వెంకటయ్య కోక దేవదాస్, ఊర వెంకటేష్ పులిమల జగ్జీవన్, ఊర సురేందర్, ఊర విజయ్, లింగాల ప్రవీణ్, ఊరే ఇద్దమ్మా, పెరికె కమలమ్మ, ఊరే మాణిక్యమ్మ, ఊరే ముత్యాలు, ఒరే సాలమ్మ, ఊరు శ్యామలమ్మ, గార్లపాటి యాదమ్మ, ఒరే మారమ్మ, ఒరే సాలమ్మ, ఉండి గొర్ల లింగమ్మ, తరి గురవమ్మ, ఎల్లమ్మ, ఊరే శ్రవణ్, వెంకటమ్మ, యాదమ్మ, తదితరులు ఉన్నారు.

# ఓపెన్ పదవ తరగతి , ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

హాలియా, ప్రభాతవార్త, జూన్ 14: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ , ఇంటర్ అడ్మిషన్ పొందేందుకు ఈ నెల 12 తేదీ నుండి అవకాశం కలదని హాలియా ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గుండ కృష్ణమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన వారు, ఆర్థిక ఇబ్బందులతో రెగ్యులర్ చదువు కొనసాగించలేని వారు ఓపెన్ టెన్త్ తీసుకోవడానికి అవకాశం ఉన్నదని, టెన్త్ క్లాస్ పాస్ అయిన వారు ఓపెన్ ఇంటర్ చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు. కోర్సులు ఎం ఇ సి , సీఈసీ , హెచ్ ఈ సి ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియం కలదు. ఇంటర్ ఒక సంవత్సరంలో పూర్తిచేసుకునే అవకాశం ఉందని ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్స్ పొందాలనుకునేవారు 9010750686 ఫోన్ నెంబర్కు సంప్రదించాలని కోరారు. పదో తరగతి దరఖాస్తుకు టి సి, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటోల ఇంటర్మీడియట్ కోసం పై సర్టిఫికెట్లతో పాటు పదవ తరగతి మెమో కూడా జత చేయాలని తెలిపారు.




## క్రీడా పాఠశాలల్లో చేరేందుకు నోటిఫికేషన్

# నేటి నుంచి మండల స్థాయిలో ఎంపికలు

*నడిగూడెం, జూన్ 15, ప్రభాత వార్త:*

202526 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేశారు. కరీంనగర్, ఆదిలాబాద్, హాకీంపేట లలో క్రీడా పాఠశాలలు ఉన్నాయి. నాలుగవ తరగతిలో చేరేందుకు విద్యార్థులకు అవకాశం ఉంది. అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ఈ పాఠశాలల్లో చేరేందుకు ప్రవేశాల ప్రక్రియ ఈనెల 16 నుంచి ప్రారంభమవుతుంది. మండల స్థాయిలో ఈనెల 19 వరకు ఎంపిక చేస్తారు. జిల్లాస్థాయిలో 23 నుంచి 26 వరకు, రాష్ట్రస్థాయిలో జులై 1 నుంచి 5వ తేదీ వరకు ఎంపికలు నిర్వహిస్తారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను జిల్లా స్థాయికి జిల్లాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు. రాష్ట్రస్థాయి పోటీలు హాకీంపేటలోని క్రీడా పాఠశాలలో నిర్వహిస్తారు. ఈ పాఠశాలల్లో నాలుగో తరగతి నుండి 20 మంది బాలురు, మరో 20 మంది బాలికలను ఎంపిక చేసి మూడు పాఠశాలల్లో 120 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారు. ఎంపికైన విద్యార్థులకు 12 క్రీడాంశాల్లో శిక్షణ ఇస్తారు. స్విమ్మింగ్, జూడో, విలు విద్య, బాక్సింగ్, అథ్లెటిక్స్, ఫుట్బాల్, జిమ్నాస్టిక్స్, ట్రై సైక్లింగ్, ఫెన్సింగ్, యోగా, రెజ్లింగ్ లలో శిక్షణ ఇస్తారు. క్రీడల్లో శిక్షణ పొందడంతో పాటు నాలుగవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ఎనిమిదిన్నర గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరున్నర గంటల వరకు శిక్షణ ఇస్తారు. మూడవ తరగతి చదివిన విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులు. 192016 నుండి 3182017 మధ్యలో జన్మించి ఉండాలి. ఎత్తు 127147 సెంటీమీటర్లు కలిగి ఉండాలి. బరువు 24 కేజీల నుంచి 33 కేజీల మధ్య ఉండాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారులు కోరుతున్నారు. ఒలంపిక్స్ ప్రపంచ ఛాంపియన్షిప్ లో రాణించిన క్రీడాకారులకు అవార్డులతో పాటు నజరానా ఇస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు కూడా ఇస్తారు. ఎంపిక సమయంలో విద్యార్థులు మూడో తరగతి మార్కుల జాబితా, కుల ధృవీకరణ పత్రం, బోనఫైడ్, తాసిల్దార్, పంచాయతీ, మున్సిపల్ అధికారులు జారీచేసిన కుల జనన ధ్రువీకరణ పత్రాలు, పది పాస్పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ ఒరిజినల్ పత్రాలతో హాజరు కావలసి ఉంటుంది. ఎంపికలు పారదర్శకంగా జరుగుతాయి.

## సదస్సులకు భారీగా దరఖాస్తులు

### ఈనెల 20 వరకు రెవెన్యూ సదస్సులు

*నడిగూడెం, జూన్ 15, ప్రభాతవార్త:*

గ్రామాల్లో నిర్వహిస్తున్న ఓ భారతి రెవెన్యూ సదస్సులకు భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. ఈనెల 3న సదస్సులు ప్రారంభమయ్యాయి. 20వ తేదీ వరకు కొనసాగనున్నాయి. జిల్లాలో 23 మండలాలు 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇప్పటివరకు నిర్వహించిన గ్రామ సభల్లో 26,367 భూభారతి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. వీటిల్లో 8668 దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేశారు. సదస్సులు పూర్తి అయిన తర్వాత గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. అధికారులు ఆశించిన దానికంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. ప్రతి మండలానికి ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లను నియమించి దరఖాస్తులను కేటగిరీల వారీగా ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. సాదా బైనమా, అసైన్డ్ భూములకు సంబంధించిన దరఖాస్తులను మినహాయించి మిగిలిన వాటిని పరిశీలిస్తున్నారు. తప్పిపోయిన సర్వే నంబర్లు, పెండింగ్ మ్యుటేషన్, కోర్టు కేసులు, డిజిటల్ సంతకాల పెండింగ్, భూ సేకరణ చేసినవి, 38 ఈ సర్టిఫికెట్ జారీ చేయనివి, వారసత్వం, ఇనాం భూములు, అసైన్డ్ భూముల సమస్య, నిషేధిత జాబితాలోనివి, పట్టాదారు పేరులో తప్పిదాలు, భూమి స్వభావం మార్పు, ఎక్స్ టెంట్ మార్పు తదితర అంశాలకు సంబంధించి 26,367 దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చాయి. గతంలో జరిగిన తప్పిదాలు తిరిగి రిపీట్ కాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతంలో పలు రకాల భూ సమస్యలతో రైతులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగారు. భూభారతి రెవెన్యూ సదస్సులతో వారి సమస్యలు త్వరలో తీరనున్నాయి. వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్నారు. ఆ తర్వాత పూర్తిస్థాయిలో రికార్డుల పరంగా విచారణ జరిపి వాస్తవాలను బహిర్గతం చేయనున్నారు. రైతుల నష్టపోకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

## బిడ్డ భవిష్యత్తును తన భవిష్యత్తు తీసుకునేది నాన్న

*మునగాల జూన్ 15 ప్రభాతవార్త*

బిడ్డ భవిష్యత్తును తన భవిష్యత్తుగా బాధ్యత తీసుకునేది నాన్నని పలువురన్నారు. ఆదివారం మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారివారి ఇండ్లలో కేకులు కట్ చేస్తూ ఒకరికి ఒకరు తినిపిస్తూ ఫాదర్స్ డే వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కుటుంబ బరువు బాధ్యతలు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యడంలో తండ్రి పాత్ర కీలకమన్నారు. నాన్నంటే నమ్మకమని, భరోసాకి భవిష్యత్తుకు పునాది అని అన్నారు. కుటుంబ పెద్దాయన నాన్న ను పలువురు సన్మానం చేశారు. కుటుంబ సభ్యులు ఆశీర్వాదాన్ని తీసు కున్నారు. ఫాదర్స్ డే లో భాగంగా సోషల్ మీడియాలో నాన్న బాధ్యతలపై నిర్వచనాలతో కూడినభావాలను ఫోన్ స్టేటస్ లలో వ్యక్తపరిచారు. తాడువాయి, వెంకట్రాంపురం, నేలమర్రి, కలకోవ, విజయరామపురం, రేపాల ,నరసింహుల గూడెం, నారాయణ గూడెం, బరకత్ గూడెం, ముకుందాపురం, ఆకు పాముల, గణపవరం, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి తదితర గ్రామాల్లో ఫాదర్స్ డే వేడుకలు సంతోషంగా జరుపుకున్నారు.

## ఆర్థిక సహాయం

*నడిగూడెం, జూన్ 15, ప్రభాతవార్త:*



అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన తెలుగుదేశం పార్టీ నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గుడిపల్లి సీతయ్య కుటుంబానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిర్వాహక కార్యదర్శి ముత్తినేని సైదేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆదివారం రూ. 15 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ ఉన్నతికి నిరంతరం పాటుపడిన వ్యక్తి సీతయ్య అని గుర్తు చేశారు. అతను పార్టీ కి అందించిన సేవలు మరచిపోలేనివని, క్రమశిక్షణ తో పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకళ్లడంలో ఎప్పుడు ముందుండేవాడన్నారు. ధైర్యంగా వుండాలని పార్టీ తరపున అండగా వుంటామని కుటుంబానికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ కె జహీర్, నాయకులు వీరన్న, ఖాసిం, సైదులు, పిచ్చయ్య, నాగేశ్వరరావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు కృష్ణయ్య మృతి బాధాకరం

*అనంతగిరి జూన్ 16 ప్రభాత వార్త:*



గొండ్రియాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నెల్లూరు కృష్ణయ్య (85) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. పార్టీ మండల అధ్యక్షుడు చేపల శ్రీనివాసరావు కృష్ణయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృష్ణయ్య చేసిన సేవలను కొనియాడుతూ కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు కృష్ణయ్య కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నమన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలి



*చిలుకూరు జూన్ 15 ప్రభాతవార్త*

ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు కృష్ణ మాదిగ ఆదేశానుసారం జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లె పంగు పంగు సూరిబాబు అన్నారు ఆదివారం నారాయణపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కృష్ణ మాదిగ ఉద్యమ ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైనదన్నారు. ఈ ఆవిర్భవ వేడుకల్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరూ జెండా ఆవిష్కరణలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరి శ్రీను కందుకూరి వెంకటయ్య కందాల సైదులు చెడపంగు కుటుంబరావు సిలక సైదులు నాగరాజు గాంధీ రాకేష్ కార్తీక్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఫాదర్స్ డే

*నడిగూడెం, జూన్ 15, ప్రభాతవార్త:*

మండలంలో ఆదివారం ఘనంగా ఫాదర్స్ డే నిర్వహించారు. కుటుంబ యజమానిగా సమాజంలో తండ్రి నిర్వహిస్తున్న పాత్రను గుర్తు చేసుకున్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా మనసులో పెట్టుకొని కుటుంబ సభ్యుల సంక్షేమానికి, అభివృద్ధికి తండ్రి ఎంతగానో దోహదపడుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. తల్లిదండ్రుల సహకారంతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటున్నామని కుమారులు, కుమార్తెలు పేర్కొన్నారు. తండ్రులకు శాలువాలను కప్పి ఆశీర్వాదం తీసుకున్నారు. చిన్నతనంలో పాదాలపై పిల్లల చిన్ని పాదాలను నిలిపి నడక నేర్పించిన తండ్రిని గుర్తు చేసుకున్నారు. చదువుల కోసం, పిల్లల ఉద్యోగాల కోసం జీవితంలో ఒక్కొక్క సమస్యను అధికమిస్తూ తండ్రి సాగించిన పోరాటం ఎనలేనిది అన్నారు. పిల్లల విజయాన్ని తమ గెలుపుగా భావిస్తూ పిల్లలను సమాజంలో ఉన్నతంగా నిలబెట్టేందుకు తండ్రి చేస్తున్న కృషిని అభినందించారు. బిడ్డల ఆశలే ఆయువుగా వారు గెలుపే లక్ష్యంగా ముందు సాగుతున్న తండ్రి కృషిని వెలకట్టలేమన్నారు. మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం, వల్లపురం, రామాపురం, రత్నవరం, చాకిరాల తదితర గ్రామాలలో ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. స్వీట్లు పంపిణీ చేశారు. తండ్రులను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.

## పాత వారిని లిఫ్ట్ ఆపరేటర్లు గా కొనసాగించాలి

*నడిగూడెం, జూన్ 15, ప్రభాతవార్త:*



గత 28 సంవత్సరాలుగా ఎడమ కాలువ లిఫ్ట్ లపై పనిచేస్తున్న సిబ్బందిని తొలగించి కొత్త వారిని కాంట్రాక్ట్ పరిధిలో నియమించడంతో ఏళ్ల తరబడి పనిచేసిన సిబ్బందిని , కుటుంబాలని బజారులో రాష్ట్ర ప్రభుత్వం పడేసిందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలోని రైతు సంఘం ఆఫీసులో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ఎత్తిపోతల ఆపరేటర్స్ సంఘం సమావేశం ఆ సంఘం అధ్యక్షుడు కొరట్ల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ప్రజా సంఘాల నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, కొరట్ల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా లిఫ్టనే నమ్ముకొని లిఫ్టులలో ఆపరేటర్స్ గా పని చేస్తున్న కార్మికుల పొట్ట కొట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గల ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని కొత్త విధానం ప్రవేశపెట్టి కాంట్రాక్టు కార్మికులను నియమించిందని దీనివల్ల పాత వారికి అన్యాయం జరిగిందని అన్నారు. ఇప్పటికీ రైతు కమిటీలు పాతవారిని కొనసాగిస్తున్నందున ప్రభుత్వం గుర్తించి వేతనాలు మంజూరు చేయాలని వారు అన్నారు. సంబంధిత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లిఫ్ట్ ఆపరేటర్ కుటుంబాలని ఆదుకోవాలని వారన్నారు. పాత సిబ్బందిలో అర్హత కలిగిన వారిని ఆపరేటర్లుగా, అర్హత లేని వారిని లస్కర్లుగా తీసుకొని వారి కుటుంబాలను ఆదుకోవాలని మంత్రిని కోరారు . ఈ సమావేశంలో కామల్ల శ్రీనివాస్, మోత్కూర్ వీరభద్ర చారి, గడ్డ వెంకన్న,నలమాదా వెంకటేష్, పల్లె వెంకటరెడ్డి, రాములు,పచ్చిపాల కనకయ్య, దేవర శ్రీనివాస్ రెడ్డి, దేవినేని విష్ణు, డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల బస్సుల డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

*మునగాల జూన్ 15 ప్రభాతవార్త*

ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారులపై ఉన్న భద్రతా నియమాలను తప్పక పాటించాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూవిద్యార్థులను ఎక్కించుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద వేగాన్ని నిరోధించాలని తెలియ జేశారు. పిల్లలకు రక్షణగా బస్సులో ఒక వ్యక్తి ఉండాలన్నారు. ముందు వెళ్తున్న వాహనాలను అధిగ మించేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇచ్చి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత డ్రైవర్ల పై ఉందన్నారు. విధుల పై డ్రైవర్లు నిరక్ష్యం చేయవద్దన్నారు. రోడ్డు క్రాసింగ్ ల వద్ద తగు జాగ్రత్తలు వహించాలన్నారు. పిల్లలు ఎక్కే ముందు దిగే ముందు జాగ్రత్త వహించాలన్నారు.

# ఎయిమ్స్ లో అత్యవసర సేవలను అందించాలి

*బీబీనగర్, జూన్ 15 ప్రభాతవార్త:*

ఎయిమ్స్ ఆస్పత్రిలో అత్యవసర సేవలను అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండలంలోని బట్టుగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన సిపిఐ మండల 3 మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ఎయిమ్స్ ఆస్పత్రిలో అత్యవసర చికిత్స కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని, రోగులకు పరీక్షల పేరిట ఆలస్యం చేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులు అవస్థలు పడుతున్నారని, ఆసుపత్రి మెయింటెనెన్స్ చేయడంలో ఇబ్బందులను తొలగించి వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మూసి నీటిని శుద్ధికరించి రైతాంగానికి మంచినీటినిఅందించాని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బునాది గాని ఫిలయిపల్లి కాలువలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. మూసి




కాలువలపై బ్రిడ్జిలను వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కాశపాక దయాకర్, సహాయ కార్యదర్శి సార కృష్ణ, నాయకులు కోరే సాయికుమార్, కోరే మంగమ్మ, కోరే అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న పచ్చిమట్ల

*భువనగిరి రూరల్ జూన్ 15 ప్రభాతవార్త*

్ర:భువనగిరి మండలం వీరవెల్లి గ్రామంలో ఉన్న కంఠమహేశ్వర స్వామి ఆలయం ఆవరణలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ సీసీ రోడ్డు పనులను పూర్తి చేశారు. గత వారం రోజుల క్రితం గౌడ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పిలుపు మేరకు గ్రామంలో ఉన్న కంఠమహేశ్వర స్వామి ఆలయంలో దైవ దర్శనం చేసుకుని మాట్లాడుతూ..తన సొంత డబ్బుతో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఆదివారం తన సొంత డబ్బులతో సీసీ రోడ్డు పనులు పూర్తి చేశారు.గ్రామంలో పార్టీలకు అతీతంగా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే అభివృద్ధి చేస్తనని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలోవీరవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ కల్పనా శ్రీనివాసచారీ, చందుపట్ల మాజీ సర్పంచ్ వల్లందాస్ ఆదినారాయి ౕణ,బండసోమారం మాజీ సర్పంచ్ నానం పద్మ కృష్ణ , వీరవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం, మండల



కార్యదర్శి సోకం రాజశేఖర్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు సర్దార్ శ్రీనివాస్, రేగు ముత్తయ్య మరియు వీరవెల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారం

*సూర్యాపేట టౌన్, జోన్15, ప్రభాతవార్త:*

్రపట్టణానికి చెందిన పేద ఆర్య వైశ్యుడు నీలా సోమేశ్వరరావుకు గుండె జబ్బుఆపరేషన్ కు సుమారు లక్షలన్నర రూపాయలు కావలసి ఉండడంతో ఆదివారం కోదాడలో సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ నూతన ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహా సభ కోశాధికారి చల్లా లక్షి ్ర కాంత్ సహకారంతో ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమ నరసయ్య 15 వేల రూపాయలు,చల్లా లక్షి ్రకాంత్ ..10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చల్లా లక్షి ్రకాంత్ మాట్లాడుతూ రైస్ మిల్లులో గుమస్తాగా పని చేయుచున్న నీలా సోమేశ్వరరావు ఆర్థికంగా పేదవాడు కావడంతో సహకారం అందించినట్లు తెలిపారు. సమాజ సేవలో ముందుండే ఆర్యవైశ్యులు ప్రమాణ



స్వీకారం రోజే సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. పేద ఆర్య వైశ్యుడైన నీలా సోమేశ్వరరావు కు ఆర్యవైశ్య సోదరులందరూ తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. నీలా సోమేశ్వర రావు సెల్: 9985933535 ఫోన్ పే ద్వారా చెల్లించవచ్చు అని తెలిపారు

## అహ్మదాబాద్ మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

*సూర్యాపేట టౌన్, జూన్ 15, ప్రభాతవార్త:*

అహ్మదాబాద్ లోని విమాన ప్రమాదంలో 274 మంది మృతి చెందిన వారికి సంతాపాన్ని తెలియజేస్తూ సామాజిక కార్యకర్త, ప్రభుత్వ ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించి మాట్లాడారు. మృతి చెందిన వారికి ఆత్మకు శాంతి కలగాలని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటన జరగడం చాలా బాధాకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మన్నెం యాదగిరి,గణేష్, రవీందర్, కృష్ణ, కృష్ణారెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*నాగారం జూన్ 14 ప్రభాత వార్త*



నాగారం మండల పరిధిలో ఫణిగిరి గ్రామానికి చెందిన అందే అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి ఉపేందర్ ఆదివారం మృతురాలి కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల పరామర్శించి 50 కేజీల బియ్యం 3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగు వెంకన్న పేరమండ్ల జాన్ వెస్లీ కల్లెట్లపల్లి రాములు అందే బాలరాజు లింగమల్లు ఆకారపు సోమయ్య ఆకారపు వెంకటయ్య కల్లెట్లపల్లి వెంకన్న కడారి వెంకటయ్య తదితరులు ఉన్నారు.




## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*బీబీనగర్, జూన్ 15 ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి చే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులంతా పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి పద్మ ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని రాయరావుపేట పడమటి సోమారం రైతు వేదిక ద్వారా మండల రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షి ంచే సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతాంగానికి నూతన వ్యవసాయ సాంకేతికత, పరిజ్ఞానం రైతుల అనుసరిస్తున్నటువంటి నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవచ్చని చెప్పారు.

## టీజీటీ అనంతరం మోడల్ స్కూల్లో అవకాశం

*తిరుమలగిరి జూన్ 15 ప్రభాతవార్త.*

మోడల్ స్కూల్ లో పీజీటీ ఇంగ్లీష్, పీజీటీ కళాశాల ఇంగ్లీష్, తీ. న్టి. లీ. ధ్ని. ధ్ని. త్రీ. అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆకాశంలో ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అప్లికేషన్ పెట్టుకున్నవారు 176.2025 డెమో కు అటెండ్ కావాలని తెలిపారు. ఈ ఉద్యోగం పూర్తిగా తాత్కాలిక ప్రాతి పదికగా ఉంటుంది అని ఆయన తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*సూర్యాపేట టౌన్, జూన్ 15, ప్రభాతవార్త:*

998 1999 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. సిద్ధార్థ ఉన్నత పాఠశాల లో చదువుకున్న విద్యార్థులంతా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా పాత రోజులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించి , పాదాభివందనాలు చేశారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ 26 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో తమ ముందుకు రావడం, సన్మానించడం శుభ పరిణామమని కొనియాడారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంతకుముందు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ గురువులు బోధించిన చదువులు, ఆశీస్సుల కారణంగా తామంతా ఉన్నత స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతరావు, సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, కె సత్యనారాయణ, కుశలవ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ లతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి రచ్చబండ కార్యక్రమం

**మర్రిగూడ,15జూన్,ప్రభాతవార్త:** వికసిత్ భారత్ అమృతకాలసేవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ సుపరిపాలన 11సంవత్సరాలు నిండిన సందర్భంగా మర్రిగూడ మండలం రాజపేటతండాలో బిజెపి పరిపాలన విజయాలపై మండల గిరిజనమోర్చా బిజెపి మండల అధ్యక్షుడు ఆంగోతు భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమం,బూత్‌స్థాయినుండి పార్టీని బలోపేతం చేయడానికి రచ్చబండ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ,మోడీ యొక్క కేంద్రప్రభుత్వంనుండి వచ్చే అనేక అభివృద్ధి పథకాలు అందరికీ అందేలా చేస్తామని మండల గిరిజన మోర్చా ఆధ్వర్యంలో హామీ ఇస్తూ,ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు కొర్ర భాస్కర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌తో దేశ ధౌత్య సామర్థ్యం మరోసారి నిరూపితమైందన్నారు.మోదీ నాయకత్వం దేశప్రతిష్టను అంతర్జాతీయంగా పెంచిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారెంటీల హామీలన్ని మోసం అని విమర్శించారు. ఇందిరమ్మ ఇల్లు పేరుతో,ఇందిరమ్మ కమిటీలతోకాంగ్రెస్ కార్యకర్తలకే ఇల్లు



కటాయించడం దౌర్భాగ్యమన్నారు.నిరుపేదలైన అర్హులకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.బిజెపి కార్యకర్తలు ప్రతి ఇంటికి చేరుకుని 11సంవత్సరాల మోడీ పాలన,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల మన దేశం నాలుగోస్థానంలో నిలిపిన ఘనత మోడీకే దక్కిందని అన్నారు.ఆయన సారథ్యంలో కేంద్ర ప్రభుత్వ విజయాలు,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించి,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్,మండల అధ్యక్షులు రాజేందర్‌నాయక్,జిల్లా నాయకులు గ్యార గోపాల్,ఉపాధ్యక్షులు కటకం నరసింహ,మండల ప్రధాన కార్యదర్శులు చాపల వెంకటేష్,రాకొండ ప్రదీప్‌రెడ్డి,కార్యకర్తలు,మహిళా మోర్చా మండల అధ్యక్షులు రమావత్ చంద్రకళ,రమావత్ ప్రసాద్,జటావత్ దత్తు,రమావత్ శేషు,ఆంగోతు హరి,రమావత్ ఆకాష్,రమావత్ చందర్,రమావత్ దిలీప్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డుపట్ల ప్రభుత్వ నిర్ణయం ఉపసంహరించుకోవాలి

**చండూరు,15జూన్,ప్రభాతవార్త:** భన నిర్మాణ సంక్షేబోర్డులో ప్రమాదవశాత్తు సహజ మరణం జరిగినటువంటి క్లేవులను బీమా రంగానికి అప్పజెప్పాలనుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని ఏఐటియుసి తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దోటి వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం చండూరులోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవనంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో యూనియన్ చండూరు మండల సమావేశం భూతరాజు శ్రీను అధ్యక్షతన జరిగింది.సమావేశానికి దోటి వెంకన్న హాజరై మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగాలకు ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచన చేయడం బాధాకరమన్నారు.2009నుంచి రాష్ట్రంలో లేబర్ డిపార్ట్‌మెంట్ ద్వారా కార్మికులకు పథకాలు




అందుతున్నాయని తెలిపారు.ఇప్పుడు ఎలాంటి కారణాలు లేకుండా బీమా రంగానికి అప్పజెప్పడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.సంక్షేమబోర్డు ద్వారా చెల్లిస్తున్న డబ్బులు లేబర్ డిపార్ట్‌మెంట్ చేతులు దులుపుకుని బీమా కంపెనీకి అప్పజెప్పడంలో మతలబు ఏంటో చెప్పాలన్నారు.కారణాలు చెప్పకుండా అధికారులు గోప్యంగా ఉంచడం,బీమా కంపెనీకి అప్పగించడం సంక్షేమ బోర్డు ఎత్తివేసే కుట్రలో భాగమేనన్నారు.బీమా కంపెనీలకు సంక్షేమ బోర్డు నిధులు మళ్లిస్తున్నారని ఆరోపించారు.బీమా కంపెనీలకు అప్పగించే టెండర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఏఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీనహైద్రాబాద్‌లోని లేబర్ కార్యాలయం ముందు తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు జెల్లా శ్రీను,ఏఐటియుసి తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల అద్యక్షుడు భూతరాజు శ్రీను,ప్రధాన కార్యదర్శి చందా మదనయ్య,ఎలవర్తి లింగయ్య,పేర్ల గురుస్వామి,నకిరేకంటి శ్రీను,పోలే యాదయ్య,పర్సనబోయిన శివ,దాసరి యాదగిరి,ఇరిగి శంకర్,ఈదులకంటి యాదయ్య, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వాసవి, వాసవి వనితాక్లబ్‌ల సేవా కార్యక్రమాలు

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 15 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ పట్టణంలోని వాసవి, వాసవి వనితాక్లబ్ లెజెండ్‌ల సంయుక్త ఆధ్వర ్యంలో డాన్ టు డెస్క్ కార ్యక్రమం ఆదివారం నిర్వహించారు. పలువురికి ఆర్థిక సహాయంతోపాటు పలు సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. దాతలు పొలిశెట్టి వెంకటేశ్వర్లు ఝాన్సీ దంపతుల సహకారంతో మాతృశ్రీఛారిటబుల్ ట్రస్ట్ సేవా సంస్థ ఆధ్వర ్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమానికి 50 కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. వాసవి సత్రంలోని చిన్నారులకు దాత ఊరె వెంకయ్య ఇందిర దంపతుల సహకారంతో నోటుపుస్తకాలు పంపిణీ చేయడంతోపాటు భరతనాట్యం, కోలాటం సభ్యులతో సమావేశం నిర్వహించారు. మట్టపల్లి గోశాలకు 4 గరుకు స్థంభాలు అందించారు. పాత



బస్టాండ్ వద్ద చెప్పులు కుట్టే కార్మికులకు వారి వృత్తిపరమైన కిట్‌తోపాటు గొడుగులు పంపిణీ చేశారు. పట్టణానికి ఆహ్వానం పలుకుతూ వెల్‌కం బోర్డులు సంస్థ పేరు మీద ఏర్పాటు చేశారు. ఉత్తమ రైతు సత్యనారాయణరెడ్డికి, రిటైర్డ్ ఆర్మీ సైనికులు వెంకటరమణలకు సన్మానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వరంగల్‌కు చెందిన వాసవి క్లబ్ ముఖ్య కార ్యనిర్వాహకులు వివిఎన్ ప్రోగ్రెస్ గోల్డెన్ ఎ.శ్రీనివాస్‌తోపాటు రీజినల్ చైర్మన్ పివి.లక్ష్మినారాయణ,జోనల్ చైర్మన్లు పైడిమర్రి సతీష్,ఉప్పల రాంనరేష్‌తోపాటు వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు



,ప్రధాన కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వరు ్లు,వాసవి వనితాక్లబ్ అధ్యక్షురాలు పొ లిశెట్టి ఝాన్సీ ్సరాణి వెంకటే శ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవల్లిక హ రీష్, కోశాధికారి కొండా లీల,ఆర్యవైశ్య గెల్లి విద్యాసాగర్,వంగవీటి లోకేష్,ఉప్ప లంచు సతీష్,బూరుగు శ్రీనివాస రావు, గుడిపాటి ప్రవీణ్‌స్వామి,కుక్కడపు కోటేశ్వరరావు,స్వామి గోపి,మాశెట్టి చిరంజీవి, పెండ్యాల నాని,దోర్నాల దయాకర్,దాసా నా గేశ్వరరావు,పేరూరి అశోక్, చేపూరి లక్ష్మణ్,ఉప్పాల రమేష్, ఆరేటి వెంకట లక్ష్మి, చిల్లంచర్ల గీత ఆనంద్,కరాలపాటి ఈశ్వ రమ్మ, వీరవెల్లి పద్మావతి, పబ్బు గీత,స్రవంతి,సో మిశెట్టి




## ఆరుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

**చింతపల్లి,15జూన్,ప్రభాతవార్త:** పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మండల పరిధిలోని ప్రశాంతపురి తండా గ్రామశివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో రైడ్ చేసి,ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు తెలిపారు.వారివద్దనుండి 2మోటార్ సైకిల్స్,4సెల్‌ఫోన్స్,2వేల నగదు స్వాధీనం చేసుకుని వ్యక్తులపై కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బిసిల ఐక్యవేదిక జెండా ఆవిష్కరణ



**గట్టుప్పల్,15జూన్,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండల కేంద్రంలో బిసిల ఐక్యవేదిక జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.కొండా లక్ష్మణ్‌బాపూజీ ఆలోచనలతో ప్రేరితమై కటకం నర్సింగరావు స్థాపించిన బిసి ఐక్యవేదిక జెండాను బిసి నాయకుడు నామని జగన్నాథం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయినుండి రాష్ట్రస్థాయి వరకు బిసిలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం,వాటా,హక్కుల సాధనకోసం అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.బిసి సమాజం సామాజికంగా,రాజకీయంగా బలపడేలా ఈ వేదిక ఆధ్వర్యంలో కృషి కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకలు మాలగాని గోపాల్,చెరుపల్లి సత్తయ్య,జెల మారయ్య,భీమగాని మల్లేశం,కర్నాటి సుధాకర్,పెదగాని రాఘవేంద్ర,తిరందాసు రాములు,దోర్నాల రాములు,చిలుకూరు అంజయ్య,నీళ్ల కుమార్,కౌడగాని శేఖర్,శీను,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసూర్యదేవునికి ఘనంగా అర్చనలు, అభిషేకములు

**మేళ్లచెరువు జూన్ 15 ప్రభాతవార్త**



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో ఆదివారం శ్రీసూర్యదేవునికి న వా౦న నా వం అర్చనలు, సూర్య నమస్కారములు, అభి షేకములు, సా ౦ ప్ ాో వ ం వ ు ల ం, న ం ద ౦ ్శ న వ శో వు ము లు, మంగళ హారతు లు, దైవ నామ స్మ రణ భజన



లు, కీర్తనలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచా ర్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణయా జి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య,మారేపల్లి పవవన్‌కు మారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎలాంటి పర్మిషన్ లేకుండా హోటల్ నడిపిస్తున్న యజమాని

### జాతీయ రహదారిపై పుట్టగొడుగుల్లాగా మొలుస్తున్న పలు హోటలు

### పట్టించుకోని అధికార యంత్రాంగం....!!

**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 15** నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామం జాతీయ రహదారి 65 పెట్రోల్ బంక్ పక్కన ఎలాంటి పర్మిషన్ లేకుండా రెండు సంవత్సరాలుగా నడిపిస్తున్న వైనం, వాటర్ బాటిల్, అంబర్ జోడబాయల్, పాన్ మసాలా, వంటివి కూల్ డ్రింక్స్ అధిక ధరకు అమ్ముతున్నారు, టిఫిన్లు, భోజనము, నాసిరకం భోజనము అందిస్తున్న యజమాని, రోడ్డు వెంబడి హోటల్ ఉండడం వల్ల పెట్రోల్ బంక్ నుండి వస్తున్న వాహనాలు హోటల్ పక్కన ఉండడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగు తున్నాయి,ప్రయాణం చేయాలంటే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు,వాహనదారులకు రాత్రి వేళలో



పలు హోటల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి, ప్రయాణం చేయాలంటే ఇబ్బంది పడుతున్నారు, పలుమార్లు హెచ్చరించారు, పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బంది, నేషనల్ జీఎంఆర్, హైవేటోల్ సిబ్బంది, పలు హోటళ్లపై తక్షణమే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుచున్నారు.

# దైద రవీందర్ ని ఘనంగా సత్కరించి ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్. ప్రభాతవార్త. జూన్ 15



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని శీది కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు,, ..దైద రవీందర్ స్వగృహంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా వారిని ఘనంగా పూలమాలవేసి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు, గుండ్లపల్లి యాదగిరి, గోసుకొండ రమేష్, ఊట్కూరి శీను, ఇరుగు రఘు, గూడపురి మార్షల్, గుండ్లపల్లి గౌతం, వంటెపాక జానీ, వంటెపాక నరేష్, గోసు కొండ జానీ,వంటెపాక జమదగ్ని, ఆరుట్ల కుమార్, ఇరుగు రవి, వంటెపాక సతీష్, తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి క్లింకార ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, జూన్ 15, ప్రభాతవార్త



చిట్యాల పట్టణానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సాత్విక కూతురు చిన్నారి క్లింకార డోలరోహణ మహోత్సవం ఆదివారం లక్ష్మీ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాస్, మారగోని ఆంజనేయులు గౌడ్, ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, జిట్ట మల్లేష్, దేశపాక రాజేష్, బొబ్బుల రామ్ రెడ్డి, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, కొల్లోజు శ్రీకాంత్, పొన్నం లక్ష్మయ్య, గౌడ్ సిపిఎం నాయకులు జిట్ట నగేష్, బిజెపి నాయకులు చికిలంమెట్ల అశోక్, గుండాల నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్. ప్రభాతవార్త. జూన్ 15*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల 15వ వార్డుకు చెందిన గౌస్య బేగం అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు షేక్ మదర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మరియు షేక్ రఫీ ఎండి షామీన్ బేగం చాన్ సుల్తానా కాలింగ్ కొండయ్య వీరందరూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ గాజుల సుకన్య శ్రీనివాస్ పన్నాల రాఘవరెడ్డి పన్నాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పల్లపు బుద్ధుడు పుట్టిన రోజు వేడుకలు

*చిట్యాల రూరల్, జూన్ 15, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లపు బుద్ధుడు పుట్టినరోజు వేడుకలను ఆపార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బుద్ధుడిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేకు కట్ చేయించి తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. బుద్ధుడు నిండు నూరేళ్లు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజలకు తనవంతు సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి నాయకులు మర్రి రమేష్, పాకాల దినేష్, రూపని యాదయ్య, మర్రి శ్రీకాంత్, ఉయ్యాల నరేష్, గుత్తా రవీందర్ రెడ్డి, మేడబోయిన శ్రీను, బోయ స్వామి, అనంతుల శంకర్, పాకాల మధు, రూపని ఎల్లయ్య, జహంగీర్, ఉయ్యాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# రామశర్మకు ఘన నివాళులు

**డిండి, జూన్ 15, ప్రభాతవార్త** దేవరకొండ మాజీ శాసనసభ్యులు స్వాతంత్ర సమరయోధులు సిపిఐ పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ రామేశర్మ ఎనిమిదో వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ప్రజా భవన్ లో జరిగింది. ఈ సంతాప సభకు జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, డిండి గ్రామ శాఖ కార్యదర్శి దుబ్బ లక్ష్మారెడ్డి, పార్టీ సభ్యులు తవిటి సైదులు, బల్మూరి సత్తయ్య, బుష్పాక గోవర్ధన్, ఎడ్ల శీను, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.







# అక్రమ కేసులు, అడ్డగోలు నోటీసులు మమ్మల్ని ఆపలేవు

### : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, జూన్ 15, ప్రభాతవార్త** అక్రమ కేసులు, అడ్డగోలు నోటీసులతో ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న పోరాటాలను ఆపలేవని నకిరేకల్ మాజీ శాసన సభ్యుడు చిరుమర్తి లింగయ్య అన్నారు. ఫార్ములా ఈ రేస్ పై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ విచారణపై ఆయన స్పందించారు. అక్రమ కేసులతో అడుగడుగున నోటీసులతో అడ్డంకులు సృష్టించే చిల్లర వేషాలు వేస్తున్నారనీ అన్నారు, కేసులు, జైళ్లు విచారణలు బిఆర్ఎస్ పార్టీని ఆపలేవనీ, కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో రేపు విచారణకు హాజరవుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి సంఘీభావంగా యావత్ రాష్ట్రమే తరలి వెళ్ళి ప్రజల పక్షాన పోరాడుతున్న కేటీఆర్ గారికి మద్దతుగా నిలుస్తామని తెలిపారు.

# నేడు వీడియో కాన్ఫరెన్స్

*చిట్యాల, జూన్ 15, ప్రభాతవార్త*

మండలంలోని చిట్యాల, గుండ్రంపల్లి, ఉరుమడ్ల గ్రామాలలోని రైతు వేదికలలో నేడు జరిగే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో మాట్లాడుతారని మండల వ్యవసాయ అధికారి గిరిబాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికల లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు అందులో మండలంలో మూడు రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఉన్నదని ఈ కార్యక్రమలో మండల రైతులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన సూచించారు.

# కోపరేట్ బ్యాంకు మాజీ కార్యదర్శి పోతుల రాములకు నివాళులు

### మాజీ శాసనమండలి చైర్మన్ నేతి విద్యాసాగర్



**నకిరేకల్. ప్రభాతవార్త .జూన్ 15** నకిరేకల్ ప్రముఖ వ్యక్తి కోపరేట్ బ్యాంకు మాజీ కార్యదర్శి మరియు అదే బ్యాంకు కు డైరెక్టర్ గా ఎన్నుకోబడిన లీడర్ మచ్చలేని మనిషి కీర్తి శేషులు పోతుల రాములు కి నివాళులు అర్పించిన మాజీ శాసనమండలి చైర్మన్ నేతి విద్యాసాగర్ నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి బండపల్లి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రసార కార్యదర్శి చనగోని వెంకన్న గౌడ్ స్థానిక కౌన్సిలర్ పోతుల సునీత రవీంద్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు సకినాల రవి ఉద్యోగసంఘాల నాయకుడు ప్రముఖ బీసీ సంక్షేమ సంఘం నాయకుడు పోతుల వెంకటనారాయణ పోతుల రామచంద్రయ్యా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అనంత రాములు నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమవరపు నర్సింహులు బీసీ సంక్షేమ సంఘం నాయకుడు ఆర్రూరి వెంకటేశ్వర్లు నకిరేకల్ యువ నాయకుడు ప్రముఖ మెకానిక్ ఆకుల నాగయ్య అందరూ నివాళులు అర్పించారు

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఈనెల 17న ఇందిరాపార్క్ లో మహాధర్నా

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**నల్గొండ టౌన్ జూన్ 15, ప్రభాత వార్త:** ఆపరేషన్ కగార్ పేరుతో మోడీ ప్రభుత్వం గత 17 నెలల కాలం నుండి అత్యంత దుర్మార్గంగా మావోయిస్టుల, ఆదివాసీలపై యుద్ధం చేస్తూ 541 మంది పైగా హత్య గావించిందని తక్షణమే శాంతి చర్చలు జరపాలని, యుద్ధ ప్రక్రియను నిలిపివేయాలని ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 17న హైదరా బాదులో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యం లో ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ను నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని చట్టాలకు తిలోదకాలిస్తూ ఆదివాసిలు మావోయిస్టులపై హత్యా కాండ కొనసాగిస్తూ నరమేధాన్ని సృష్టిస్తుందని అన్నారు. విదేశీ బహుళజాతి కార్పోరేట్ సంస్థలకు అటవీ సంపదను అప్పచెప్పుటకు కుట్ర పన్నుతూ ఆదివాసీలపై మావోయిస్టులపై హింసకు పాల్పడుతుందని అన్నారు. మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావును చంపిన మరుసటి రోజున రెండున్నర వేల ఎకరాల భూములను, చెట్లను ఆదానికి అప్పజెప్పడంలోనే ఈ దేశ ప్రజలకు అర్థమైందని అన్నారు. ఆదివాసీలకు గిరిజనులకు ఉన్నటు వంటి చట్టబద్ధ హక్కులైన 1 /70 పిసా చట్టం, అటవి సంరక్షణ చట్టాలు కాలరాస్తూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని, ఈ దేశ ప్రజలను చంపుకు తింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యుద్ధాన్ని నిలిపివేసి ఆదివాసీలు, మావో యిస్టులతో శాంతి చర్చలు జరపాలని రాజ్యాంగ బద్ధమైన చట్టబద్ధమైన నిబంధనలు మోడీ ప్రభుత్వం అనుసరించేటట్లుగా ఒత్తిడి తీసుకు రావడానికి మావోయిస్టులతో శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగిరావాలని ఈనెల 17న హైదరాబాద్ లో జరిగే మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యా వంతులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, విద్యావంతులు వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు గౌడ్, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే పర్వతాలు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ సిహెచ్ సుధాకర్ రెడ్డి, ఎరుకల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు మానిపాటి బిక్షం, రైతాంగ ప్రతిఘటన వేదిక కన్వీనర్ గూడూరు జానకిరామ్ రెడ్డి, టీజేఏసీ కన్వీనర్ తోట నరసింహా చారి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు బొంగురాల నరసింహ, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బివి చారి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జనార్దన్ గౌడ్, మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కల్లూరు అయోధ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# లక్షలు వెచ్చించారు... లక్షణంగా మారిచారు..



దుర్గంధం వెదజల్లుతున్న డంపింగ్ యార్డ్... మత్స్యకారుల అవస్థలు...

**డిండి, జూన్ 15, ప్రభాతవార్త** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన డంపింగ్ యార్డ్ లు నేడు ఆలనా పాలనా లేక ప్రజల అవస్థలు పడుతున్నారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే డిండి మండల కేంద్రంలోని స్మశాన వాటికకు వెళ్లేదారిలో డిండి ప్రాజెక్టు పక్కనేవున్న డంపింగ్ యార్డ్ దుర్గంధం వెదజల్లుతోంది. వాస్తవానికి గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్మించి తడి పొడి చెత్తను వేరు చేయడమే లక్ష్యంగా ఈ డంపింగ్ యార్డ్ నిర్మించారు. అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఓడిపోవడంతో నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ లను పట్టించుకోవడం లేదు. దీంతో అక్కడ గ్రామంలోని చెత్తనంతా పడవేయడంతో పందుల స్వైరవిహారంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో చేపలు పట్టేందుకు వెళ్లే మత్స్య కారులు, అక్కడి రైతులు ఈ వాసనను భరించలేక పోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ను అక్కడి నుంచి మార్చి మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పంచాయితీ కార్యదర్శి వివరణ..**

గతంలో స్థల కేటాయింపు చేసి డంపింగ్ యార్డ్ నిర్మించి చెత్త సేకరణ డంపు చేస్తున్నామని, అది అప్పటినుంచి ఇప్పటివరకు అలాగే కొనసాగుతుందన్నారు. ఎక్కడికైనా మార్చాలన్న స్థలం లేనందువల్ల అక్కడే కొనసాగుతోందని పంచాయతీ కార్యదర్శి వివరించారు.

## తక్షణమే మార్చాలి

**ఎదురు కృష్ణయ్య, డిండి గ్రామస్తుడు**



డంపింగ్ యార్డ్ పక్కనే పందుల దొడ్డి ఉన్నదని, అక్కడి దుర్వాసన తట్టుకోలేక పోతున్నామని తక్షణమే అధికారులు పట్టించుకుని డంపింగ్ యార్డ్ ను అక్కడి నుంచి మార్చాలని గ్రామానికి చెందిన ఎదురు కృష్ణయ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మత్స్యకారుల అవస్థలు వర్ణనాతీతం...

**కామాటి సత్యం, మత్స్యకారుడు**



ప్రాజెక్టులో కి వెళ్లేందు కు మత్స్య కారులు డంపింగ్ యార్డ్ నుంచి వెళ్లాల్సిందేనని, కానీ అక్కడ వెదజల్లుతున్న దుర్గంధం, పందుల స్వైరవిహారంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిండి పట్టణానికి చెందిన కామాటి సత్యం అనే మత్స్యకారుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. అక్కడ పేరుకే డంపింగ్ యార్డ్ అన్నట్టుగా మారిపోయిందని, గ్రామ పంచాయతీ నుంచి గ్రామంలో సేకరించినటువంటి చెత్తను పక్కనే గుంతలో పడవేయడంతో పక్కనే ఉన్న పందుల దొడ్డి నుంచి పందులు స్వైర విహారం చేస్తున్నాయని, స్మశాన వాటికకు వెళ్లే ప్రజలు మత్స్యకారులు వాసన తట్టుకోలేనంతగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని చెత్త డంపింగ్ను అక్కడి నుంచి తొలగిస్తే బాగుంటుందన్నారు.

# డంపింగ్ యార్డ్ లో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న మంటలు

సమీప గ్రామాల్లో దట్టంగా కమ్ముకున్న పొగ

**నల్గొండ రూరల్ మండలం జూన్ 15, ప్రభాతవార్త:** నల్గొండ మండలం చందనపల్లి గ్రామ సమీపంలోని డంపింగ్ యార్డ్ లో ఆదివారం సాయంత్రం భారీగా మంటలు చెలరేగడంతో సమీప గ్రామాల్లో దట్టంగా పొగ కమ్ముకొని స్థానిక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డంపింగ్ యార్డ్ లో సాయంత్రం, రాత్రి వేళల్లో మంటలు పెట్టడంతో సమీప గ్రామాలైన చందనపల్లి, ఖాజీ రామారం, శేషమ్మ గూడెం, తానేదారుపల్లి గ్రామ పంచాయతీ లో శ్వాసకోశ, వాంతులు, జ్వరం తల తిరుగుడు రోగాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ, బూడిద వలన నీరు, గాలి కలుషితమవుతుందని, పంటలపై ప్రభావం చూపి దిగుబడి తగ్గుతుందని, పక్కన మంచినీటి రిజర్వాయర్ ఉదయ సముద్రం నీరు బూడిదతో కలుషితమవుతుందని స్థానికులు తెలిపారు. సంబంధిత మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు డంపింగ్ యార్డ్ నుండి పొగరాకుండా నివారించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని అవసరమైతే మంచినీటి రిజర్వాయర్ పక్కనున్న డంపింగ్ యార్డ్ ను తొలగించాలని వేడుకుంటున్నారు.



## నల్లగొండ వార్త

# జర్నలిస్టుల సమస్యలపై డబ్ల్యూజేఐ పోరాటం

*నల్గొండ టౌన్ జూన్ 15, ప్రభాతవార్త:*



పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ దేశాయ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన యూనియన్ సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న అక్రిడేషన్ లను వెంటనే ఇచ్చే విధివిధానాలను ప్రకటించి అర్హులైన వారందరికీ ఇవ్వాలన్నారు. జర్నలిస్టులు సంక్షేమంలో భాగంగా అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు, ఆసుపత్రిలో ఉచిత చికిత్స తదితర అంశాలతో పాటు పాత్రికేయుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి కలిసి వినతి పత్రం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైలు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని టోల్ చార్జీలు మినహాయింపు ఇవ్వాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. తమ వృత్తిలో భాగంగా జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉంటే సమాజంలో వారి పట్ల గౌరవం పెరుగుతుందని దేశ హితం కోసం పనిచేయాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా దేశంలోని 16 రాష్ట్రాల్లో పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని దేశంలో అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని వారన్నారు. అనంతరం డబ్ల్యూజేఐ నల్గొండ జిల్లా అడ్ హాక్ కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ దేశాయ్ లు ప్రకటించారు. కన్వీనర్ గా గుంటి రామకృష్ణ, కో కన్వీనర్లుగా పాశం అశోక్ రెడ్డి, కట్ట రాంబాబు, భూపతి రాజు, ముచ్చర్ల విజయ్ లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనగాం సురేష్, అల్లి మల్లికార్జున్, ముచ్చర్ల శ్రీనివాస్, రవీందర్, అంబటి తిరుమలేష్, తోగోటి రమేష్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కత్తుల యాదగిరి, టి. యాదయ్య, కత్తుల హరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు వీడియో కాన్ఫరెన్స్

*కట్టంగూర్, జూన్ 15, ప్రభాతవార్త*

మండలంలోని కట్టంగూర్, ఐటి పాముల, పామన్ గుండ్ల గ్రామాలలోని రైతు వేదికలలో నేడు జరిగే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో మాట్లాడుతారని మండల వ్యవసాయ అధికారి వై.గిరి ప్రసాద్ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికల లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు అందులో మండలంలో మూడు రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఉన్నదని, ఈ కార్యక్రమంలో మండల రైతులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన సూచించారు.

# నేడు డిండిలో వీడియో కాన్ఫరెన్స్

*డిండి, జూన్ 15, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన డిండిలోని రైతు వేదికలలో నేడు జరిగే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో మాట్లాడుతారని మండల వ్యవసాయ అధికారిణి రెహానా, ఏఈవోలు పరమేశ్వరి, విజయ తెలిపారు. ఈమేరకు ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతు వేదికల లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు అందులో మండలంలో మూడు రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఉన్నదని, ఈ కార్యక్రమంలో మండల రైతులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని వారు సూచించారు.

# ఆర్యవైశ్య సేవా స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శం

*-ఆర్యవైశ్యులు అని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి - ఆర్యవైశ్యులకు మంత్రి ఉత్తం నేను ఎంతో రుణపడి ఉంటాం.*

*- గత 30 ఏళ్లుగా మా దంపతులకు ఆర్యవైశ్యులతో అనుబంధం విడదీయలేనిది ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి*

**-ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా.**

*కోదాడ, జూన్ 15, ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అన్నారు. ఆదివారం స్థానిక గుడు గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ





స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మంత్రి ఉత్తం తోపాటు తనకు ఆర్యవైశ్య సంఘాలతో విడదీయని అనుబంధం ఉందని ఆత్మీయ భావాన్ని వ్యక్తం చేశారు. తమ ఇంటి ఆడబిడ్డగా తనను ఆదరిస్తున్నారన్నారు. ఆర్యవైశ్య సేవ స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శమని కొనియాడారు. ఆర్యవైశ్యుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చున్నారు. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. వాసవి మాత ఆశీర్వాదంతో అతి త్వరలో భవన నిర్మాణానికి పనులు ప్రారంభమవుతాయన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రంలోనే అత్యంత బలమైన సంఘం అన్నారు. సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం సామాజిక సేవ రంగంలో అగ్రస్థానంలో నిలిచి రాష్ట్రంలో పేరుగాంచాలని, నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా విభాగం మరింత చైతన్యవంతంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభ పక్షాన ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ ్మనారాయణ మాట్లాడుతూ కోదాడ వైశ్యులు రాజకీయ చైతన్యంలో అగ్రస్థానంలో



ఉంటారని కొనియాడారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహకారం అందిస్తానన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్స య్య, కోశాధికారి చల్లా లక్ష్మీ ్మకాంత్ తో పాటు కార్య వర్గానికి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీ ్మనారాయణ, మహిళా విభాగంలో ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలుగా గరినే ఉమామహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి ్మ, కోశాధికారిగా వెంకటలక్ష్మి ్మ తోపాటు కార్యవర్గాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, జిల్లా రాజకీయ విభాగ చైర్మన్ కక్కిరేని శ్రీనివాస్ మీడియా విభాగ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు ఎన్నారై విభాగం చైర్మన్ ఇరుకుల చెన్నకేశవరావు



వర్కింగ్ ప్రెసిడెంట్ ఒరుగంటి నాగేశ్వరరావు లచే ఇరుకుల్ల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా బొమ్మిడి అశోక్, ప్రధాన కార్యదర్శిగా చల్ల అశోక్, కోశాధికారిగా స్వామి గణేష్ , ఉపాధ్యక్షులుగా డాక్టర్ భరత్ చంద్ర, ఇమ్మడి అనంత చక్రవర్తి, భరత్ ,సాయి, ప్రవీణ్ లచే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరే లక్ష్ మణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథులను, నూతన కార్యవర్గ సభ్యులను, ఆర్యవైశ్య పెద్దలను ఘనంగా సన్మానించారు. కాగా జిల్లా ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్యులు తరలివచ్చారు. సభా ప్రాంగణం ఆర్యవైశ్య సోదరులతో మహిళలతో సందడిగా మారింది. జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘ నాయకులు అవోపా బాధ్యులు వాసవి క్లబ్స్ బాధ్యులు , జిల్లా లోని వివిధ మండలాల, గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## మోడీ పథకాలను విస్తృత ప్రచారం చేయాలి

*రాజపేట, జూన్ 15 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం మోడీ అందిస్తున్న పథకాలను గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి బిజెపి కార్యకర్తపై ఉందని బిజెపి రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య అన్నారు. ఆదివారం వికసిత్ భారత్ కార్యక్రమం రాజపేట మాజీ ఎంపీటీసీ మండల కన్వీనర్ దాచేపల్లి రాజు అధ్యక్షతన రాజపేటలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా బొట్టు అబ్బయ్య మాట్లాడుతూ దేశ క్షేమం కోసం, ప్రజల సంతోషం కోసం మోడీ అందిస్తున్న పథకాలు నిర్ణయాలను ఇతర దేశాల వారు కూడా అభినందిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ సభ్యులు చింతం వేణు బొట్టు అబ్బయ్యను శాలువాతో సత్కరించారు. రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ మండల నాయకులు, కార్యకర్తలు, జిల్లా, రాష్ట్ర నాయకులు, బూతు అధ్యక్షులు, శక్తి కేంద్రం అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రబారీలు, ప్రతినిధులు మోర్చా అధ్యక్షులు పాల్గొన్నారు. రాజపేట మండలం బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి వందన సమర్పణ చేసి నూతనంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నిండు భగవాన్ రెడ్డిని సత్కరించారు.

## టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



*రాజాపేట, జూన్ 15 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య అక్రమ అరెస్టును నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేద బడుగు బలహీన వర్గాలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, అభివృద్ధి పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఏకైక ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య చరిత్రలో నిలిచిపోతాడని తెలిపారు. ఎమ్మెల్యే ఇంట్లో పని చేసే గంధ మల్ల రవి ఆత్మహత్య పై ఆలేరు ప్రజలకు నా అనుమానాలు నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.రాజపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేష్, టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల అధ్యక్షులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, ప్రజా ప్రతినిదుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గోపి కర్ణాకర్ రెడ్డి, జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, నాగిర్తి జనార్ధన్ రెడ్డి, గజ్జల రాజు, మోత్కుపల్లి బాలకృష్ణ, ఎమ్మ భాస్కర్, బొడ్డు భాస్కర్, వరిమడ్ల బాలకృష్ణ, పిట్టల వెంకట్, గోరంట్ల సాయి, ఎర్రగుంట కిషన్, దేవలా నాయక్, ఉల్లి రమేష్, ఆకుల శ్రీశైలం, ఎర్రగుంట కిషన్ తదితరులు పాల్గొన్నారు. ఎస్సై అనిల్ కుమార్ పోలీసుల రంగప్రవేశంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## లారీ ఓనర్ అసోసియేషన్ నూతన కమిటీ



*ఆలేరు జూన్ 15 ప్రభాతవార్త*

ఆ్తలేరు పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎండి వలి, వర్కింగ్ ప్రెసిడెంట్గా పగిడపాటి వెంకటరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పత్తి వెంకటేష్, లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఆర్టిఐ కమిషనర్

*తుర్కపల్లి, జూన్ 15 ప్రభాతవార్త*



త్తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి చంద్రమోళి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోట సురేష్ ,కూరెళ్ళ బాలకృష్ణ, బండారి శీను, తదితరులు పాల్గొన్నారు

## వీడియో కాన్ఫరెన్స్వ్యవస్థ ప్రారంభం

*గట్టుప్పల్,15జూన్,ప్రభాతవార్త:*

రైతు వేదికకు నూతనంగా దృశ్య శ్రవణ పరికరం(వీడియో కాన్ఫ రెన్స్ వ్యవస్థ)ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అక్టోబర్16న రాజేంద్రనగర్నుండి అధికారికంగా ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతువేదికల్లో ఒకే సారిప్రారంచబడుతోందని, గట్టుప్పల్ రైతువేదికలో కూడా ప్రత్యక్ష ప్రసార రూపంలో ఈ ప్రారంభోత్సవం ఉంటుందని గట్టుప్పల్ ఏఈవో తెలిపారు. రైతు సోదరులందరూ ఈ కార్యక్రమానికి సమయానికి హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

## వెంకటయ్య అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాం



*.ఆలేరు జూన్ 15 ప్రభాత్తవార్త*

యాదగిరిగుట్ట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రజల పక్షాన ఉన్నటువంటి కర్రే వెంకటయ్య శాంతియుతంగా అమర నిరాహార దీక్ష చేపట్టితే అక్రమంగా దీక్ష భగ్నం చేసి మరి వెంకటయ్య ఎక్కడో తీసుకెళ్లి ఇప్పటివరకు కూడా వదిలిపెట్ట లేదని ,తనకు ఏదైనా జరిగితే ఐలయ్య బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు.1500 కోట్ల రూపాయలు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని అంటున్నారు కానీ గత ప్రభుత్వంలో మంజూరు అయిన నిధులేనని లోకమంతా తెలుసు అని మళ్లీ మళ్లీ శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్యాదపాక నాగరాజు, పంతం కృష్ణ, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ఎండి గోరేమియా, జింకల రామకృష్ణ, సంతోష్ రెడ్డి, ఎండి జమాల్, ఆ కటకం బాలరాజు, బాసానిప్రశాంత్ , చింతపండు సుదర్శన్, కాసుల (బన్నీ,) తదితరులు పాల్గొన్నారు

## భట్టికి నాయకుల జన్మదిన శుభాకాంక్షలు

*రాజాపేట, జూన్ 15 ప్రభాతవార్త*

త్తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు విట్టల్ నాయక్ లు ప్రజాభవన్ లో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు

# ముఖ్యమంత్రి సందేశాన్ని విజయవంతం చేయాలి

తిరుమలగిరి జూన్ 15 ప్రభాతవార్త.

నేడు మధ్యాహ్నం మూడు గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతు వేదికలకు మూడవ ఫేస్ కింద ఏర్పాటు అయినటువంటి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్ ప్రారంభోత్సవంతోపాటు 2025 వ సంవత్సరం వానాకాలం రైతు భరోసా విడుదలకు రేపు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమమును వీక్షి ంచుటకు 1.తొండ రైతు వేదిక మరియు ( గౌరవ మండల తాసిల్దార్ హరి ప్రసాద్ నోడల్ ఆఫీసర్ గా ఈ రైతు వేదిక కు ఉంటారు)2.మామిడాల రైతు వేదిక నందు (మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు నోడల్ ఆఫీసర్ గా ఈ రైతు వేదికకు ఉంటారు)వీక్షి ంచుటకు ఏర్పాట్లు చేయడమైనది. కావున రైతు సోదరులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయగలరని వారు కోరారు. 2025 వానాకాలం కు సంబంధించినటువంటి రైతు భరోసా కు చివరి తేదీ 20 జూన్ 2025 కావున రైతులందరూ వెంటనే కొత్త పట్టాదర్ బుక్కు వచ్చినవారు మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించి ఆన్లైన్ చేయించుకోవాల్సిందిగా కోరుతున్నాను అట్లానే రైతు బీమాకు కూడా అప్లై చేసుకోవాలని ఆయన కోరారు ఇట్టి అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.




# మౌలిక వసతులు కల్పించాలి

మిర్యాలగూడ. జూన్ 15 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం బాపూజీ నగర్ 21 వ వార్డులో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్ , పాతూరి శరత్ , మండడి కన్నారెడ్డి లు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే ఆదేశం మేరకు 21వ వార్డ్ పరిధిలోని డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన వారు మాట్లాడారు. వార్డు పరిధిలో డ్రైనేజీ నిర్మాణాలు , కరెంటు స్తంభాలు లేనిచోట తప్పకుండా వేయిస్తామని హామీ ఇచ్చారు. లబ్దిదారులందరికి రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని డీలర్ తో అన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## నూతన పట్టా రైతులు రైతు భరోసా కు అప్లై చేసుకోవాలి

హుజూర్‌నగర్ ఏడీఏ రమావత్ రవి

హుజూర్‌నగర్ రూరల్,జూన్15,ప్రభాతవార్త:

హుజూర్‌నగర్ మండలం లోని రైతులు వీడియో కాన్ఫరెన్స్ లను సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ రమావత్ రవి ఆదివారం కోరారు.రైతులకు పెట్టుబడి సాయం గా రైతుభరోసా విడుదల కార్యక్రమం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియం నుండి సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని,రైతు భరోసా కి సంబంధించిన విధివిధానాలు ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం లో వివరిస్తారని చెప్పారు. ప్రజాప్రతినిధులు, రైతులందరూ తమకు అందుబాటులో ఉన్న రైతు వేదికల వద్ద ప్రత్యక్షప్రసార కార్యక్రమం లో పాల్గొని వీక్షించాలని ఏడిఏ రవి కోరారు. హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి,మాచవరం రైతు వేదికలలో కొత్తగా వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ ను అమర్చినట్లు ఆయన చెప్పారు. వ్యవసాయం లో కాలానుగుణంగా రైతులకు ఉన్న సందేహాలను తీర్చటానికి ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఆధునిక వ్యవసాయంలో మెళకువలు తెలుసుకోవడానికి యూట్యూబ్ ద్వారా వీడియోలు రైతువేదిక లలో నివీడియో సిస్టమ్ ద్వారా వీక్షించవచ్చని,పంటల పై సందేహాలు ఉంటే వ్యవసాయ అదికారులు నివృత్తిచేస్తారని పేర్కొన్నారు.ఈ నెల 5 వ తారీఖు వరకు భూభారతి లో కొత్తగా నమోదైన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని కొత్త పాస్‌బుక్,ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా వివరాల జిరాక్స్ లతో ఆయా గ్రామాల వ్యవసాయఅధికారులను సంప్ర దించాలని కోరారు.



## రైతులు రైతు నేస్తం కార్యక్రమం లో పాల్గొనాలి వ్యవసాయ విస్తరణాధికారి పార్వతి

మాడుగులపల్లి, జూన్ 14ప్రభాతవార్త

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోమవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా, రైతు వేదికలలో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, రైతు భరోసా, రిజిస్ట్రేషన్, రైతులలో నెలకొన్న పలు సందేహాలపై, రేతూనేస్తం కార్యక్రమంలో, సోమవారం నాడు నిర్వహిస్తున్నందున, చిరుమర్తి పరిసర ప్రాంత రైతులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని పలు, సమస్యలపై, సమాధానాలను తెలుసుకోనుటకు,రైతులు రైతు నేస్తం కార్యక్రమం లో పాల్గొనాలని, వ్యవసాయ విస్తరణ అధికారి పార్వతి పత్రిక సమావేశం లో తెలిపారు.

## మోడీ నాయకత్వం దేశానికి గర్వకారణం

నార్కెట్పల్లి ప్రభాతవార్త జూన్ 15

దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంకల్పాలు, సాధించిన విజయాలు ప్రతి భారతీయునికి గర్వకారణమని పేర్కొన్నారు బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి .భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు బీజేపీ నార్కెట్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఒక సమర్థవంతమైన నాయకుడి చేతిలో దేశ భవిష్యత్తు ఏ విధంగా ఉంటుందో మోడీ నాయకత్వంలో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవాన్ని పెంచిన విధానాన్ని బట్టి తెలుస్తుందని ఆయన అన్నారు .శత్రు దేశాలకు ముచ్చమటలు పట్టించిన ఘనత నరేంద్ర మోడీ దే అని ఆయన వ్యాఖ్యానించారు . కుటుంబ పాలన స్వార్థ రాజకీయాలు లేని భారతీయ భారతీయ జనతా పార్టీ పాలనలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పజ్జూరి వెంకటరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మెడబోయిన శీను మునుకుంట్ల గణేష్ పాల్వాయి భాస్కరరావు మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు




# ఈనెల 17న మహాధర్నాను జయప్రదం చేయాలి

నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 15..

ఉచిత విద్యుత్ పెండింగ్ బిల్లులు సంక్షేమ పథకాల అమలు కోసం జూన్ 17న రజకుల మహా ధర్నా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జూన్ 17 హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూరజక, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల ఉచిత విద్యుత్తు పథకం పెండింగ్ (బకాయిలు) కరెంటు బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, అధిక బిల్లులను రద్దు చేయాలని,ఈ పథకాన్ని కేటగిరీ ఎల్ టి2 నుండి ఎల్ టి 4 కేటగిరీకి మార్చాలని అలాగే మోడ్రన్ దోబీఘాట్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజక, నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు జీ.వో నెం. 2 ప్రకారం 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ద్వారా సుమారు 1,12,586 మందికి పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి కానీ గత సంవత్సర కాలంగా ఉచిత విద్యుత్తు పథకానికి రజకులకు రూ.187 కోట్లు, నాయి బ్రాహ్మణులకు రూ.43కోట్ల పెండింగ్ బకాయి బిల్లులు బడ్జెట్ ను ప్రభుత్వం విద్యుత్ శాఖకు సకాలంలో చెల్లించటం లేదు. అట్టి పెండింగ్ బిల్లులు వేలాదిగా పెరిగిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో తక్షణమే బిల్లులు చెల్లించాలని తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నారు. కనుక జిల్లాలోని అన్ని గ్రామాల్లో కొన్నిచోట్ల కనెక్షన్లు కూడా కట్ చేస్తామని బెదిరిస్తున్నారు. నేడు సరాసరిగా ఒక్కొక్క వృత్తిదారుడికి 60 నుంచి 70 వేల వరకు కరెంటు బిల్లులు పెండింగులో ఉన్నాయి. వాటిని వెంటనే ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసి విద్యుత్ శాఖకు పూర్తిగా చెల్లించి (జీరో) బిల్లు అయ్యే విధంగా చేయాలని జూన్ 17న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా జరుగుతుంది,పలుమార్లు వృత్తిదారుల సంఘం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది అయినా ప్రభుత్వం రజకుల సమస్యలను పెడచెవిన పెడుతున్నారు. కావున ఈ ధర్నాకు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు.రజకుల ప్రధాన డిమాండ్ లుఉచిత కరెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలి రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలి రజకులకు 50 సంవత్సరాలకే పించను పథకం అమలు చేయాలి రజక ప్రమాద భీమా పథకం అమలు చేయాలి 94 జీవో ప్రకారం పట్టణాల్లో మోడ్రన్ ధోబీఘాట్ లో నిర్మాణం ప్రారంభం చేయాలి రాజీవ్ యువశక్తి సబ్సిడీ రుణాలు అందరికీ ఇవ్వాలని ఒక ప్రకటనలో కోరారు.

## కరెంట్ షాక్ కు గురై మేకల మృతి

బీబీనగర్, జూన్ 15 ప్రభాతవార్త



:మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన మూర్తి గళ్ళ మైసయ్య కు చెందిన మేకలు ఆదివారం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు బాధితులు మైసయ్య తెలిపారు. ఆదివారం మేకలు మేపుతుండగా ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు మేకలు వెళ్లి మేస్తుండగా కరెంట్ షాక్ కు గురై మృతి చెందినట్లు రోదిస్తూ తెలిపారు. ఖరీదైన మేక చనిపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడ్డాయని ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరారు.

## దోపిడి రహిత సమాజ నిర్మాణమే సిపిఎం లక్ష్యం

నల్గొండ టౌన్ జూన్ 15 ప్రభాతవార్త:



దోపిడి రహిత సమాజ నిర్మాణమే సిపిఎం లక్ష్యమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని పెద్దబండ ఎస్బిఐ ఫంక్షన్ హాల్ లో 2 రోజులపాటు జరుగుతున్న సిపిఎం నల్గొండ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ సమాజం దోపిడీ కొనసాగిస్తూ పేదలను మరింత పేదలుగా మారుస్తున్నారని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు అందాలని సిపిఎం పోరాడుతుందని అన్నారు. కేంద్రంలో బిజెపి కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలు రద్దుచేసి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపించారు. రైతాంగానికి కనీసం మద్దతు చట్టం చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్ముతూ సార్వభౌమత్వాన్ని ప్రజలకు కూలి భూమి అందే వరకు దోపిడీ అంతమయ్యే వరకు ఎర్రజెండా ప్రజల గుండెల్లో ఉంటుందని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, మతం మతోన్మాదం ప్రతిఘటన ఉద్యమాలు అనే అంశంపై పిట్టల రవి బోధించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, కొండ అనురాధ, నల్లగొండ, తిప్పర్తి, కనగల్, మాడ్గులపల్లి మండల కార్యదర్శులు నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, కానుగు లింగస్వామి, పుల్లెంల శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో విస్తృతంగా సేవ కార్యక్రమాలు

నేరేడుచర్ల జూన్ 15 ప్రభాతవార్త నేరేడుచర్ల వాసవి వనితక్లబ్ ల ఆధ్వర్యంలో ఉదయాస్తమాన సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి విస్తృతమైన సేవా కార్యక్రమాలను నిర్వహించారు, స్థానికశివాలయంలో గోవు కోసం గరుకు స్తంభము రామాలయం వద్దరెండు సిమెంట్ బెంచీలు, అంగవైకల్యాన్ని నిరోధించడానికి సృజనాత్మకత కిట్లు అంగన్వాడి ఉపేంద్రకుఆశ వర్కర్ సీతమ్మకు అందజేశారు చెప్పులు కుట్టే వారికి గొడుగు దానికి సంబంధించిన సామాగ్రి, ఝాన్సీ అనే మహిళా రైతు వెంకటయ్య రైతు లకుచిరు సన్మానం



ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంక్ అందజేశారు, మధుమేహ వ్యాధి పరీక్షలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గుమ్మడీ వెల్లి శ్రీనివాస్, గెస్ట్ ఆఫ్ హానర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లకుమారపు మల్లయ్య రీజియన్ చైర్మన్ వెచ్చా సతీష్, రీజియన్ సెక్రటరీ లకుమారపు, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ ్మనరసింహారావు డిస్టిక్ ఇంచార్జ్ లు కందిమండ శ్రీనివాస్, సిల్వర్ స్టార్ కొత్త లక్ష ్మణ్, కందిబండ శ్రీనివాస్, కంది బండ వాసంతి, వీరవెల్లి శ్రీలత, వాసవి క్లబ్ అధ్యక్షులు అయితా కృష్ణ సుమంత్ ప్రధాన కార్యదర్శి గరిణెవాసు కోశాధికారి చెరుకు రామువనితా క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, కోశాధికారిరేపాల ఊర్మిళ, ఈగ భాగ్యలక్షి ్మ, పోలిశెట్టి వెంకటేశ్వర్లు నటరాజు, జూలూరి అశోక్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా నూతన కార్యవర్గంలో ప్రమాణ స్వీకారంచేసిన నేరేడుచర్ల ఆర్యవైశ్యులు

నేరేడుచర్ల జూన్ 15 ప్రభాతవార్త కోదాడలో ఆదివారం నిర్వహించినసూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం మహోత్సవంలో నేరేడుచర్ల పట్టణము మండలానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు పలు పదవులలో ప్రమాణ





స్వీకారం చేశారు, ఉపాధ్యక్షులుగా రాచకొండ రామ్మోహన్ రావు. తడకమళ్ల నరసింహ స్వామి. రాచకొండ శ్రీనివాసరావు. పోలా విశ్వనాథం. కందిబండ శ్రీనివాసరావు. గెల్లి లక్ష్మీ ్మనరసింహారావు. కందిబండ హరి. సహాయ కార్యదర్శులుగా ఊటుకూరి నటరాజ్. కొత్త లక్ష ్మణ్. నీల శ్రీనివాస్. పోలిశెట్టి వెంకటేశ్వర్లు. అయిత కృష్ణ సుమంత్. కార్యవర్గ సభ్యులుగా గజ్జల కోటేశ్వరరావు. ఉప్పల పుల్లయ్య. నీల రామ్మూర్తి, జిల్లా మహిళా ఆర్యవైశ్య ఉపాధ్యక్షురాల్లుగా కందిబండ వాసంతి, ఈగ భాగ్యలక్షి ్మ లు ప్రమాణ స్వీకారం చేశారు, ప్రమాణ స్వీకారం అనంతరం కోదాడ శాసనసభ్యురాలు నలమాల ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు. అమరవాది లక్ష్మీ ్మనారాయణ. తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత.జిల్లా అధ్యక్షులు వెంపటి



వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమ నరసయ్య కోశాధికారి చెల్లా లక్షి ్మ కాంత్ లను శాలువాలతో ఘనంగా

## హ్యాపీ లైఫ్ పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి



మఠంపల్లి. 15 ప్రభాతవార్త.

మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మైండ్ పవర్ లో ప్రపంచ రికార్డు గ్రహీత తాటికొండ వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ రచయిత జర్నలిస్ట్ విజయ ఆర్కే కలసి రాసిన వ్యక్తిత్వ వికాస రచన హ్యాపీ లైఫ్ మీ ఆనందం మీ చేతుల్లోనే పుస్తకాన్ని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదివారం ప్రగతి భవన్ లోని చీఫ్ మినిస్టర్ క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోషం లేని జీవితం ఎన్ని సంపదలు ఉన్నా పరిపూర్ణం కాదని అన్నారు పుస్తకం రాసిన రచయితలను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యుడు అంజనీ కుమార్ యాదవ్ ఘంటా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. జూన్ 15 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి ్మ చెంచులక్షి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 15 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 10వ వార్డు పరిధిలోని రెడ్డిబజార్‌లో నేషనల్ ఫాదర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ గుండా ఫణి రాంరెడ్డి ఆధ వ్యర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి స్థానికంగా ఉన్న వార్డు ప్రజలకు, చిన్నారులకు, వి ద్యార్థులకు కేక్ పంచిపెట్టి పితృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లల ఎదుగుదలలో, కుటుంబ బాధ్యతలో తండ్రి స్థానం గొప్పదని ఎంతో కష్టపడి కనిపెంచి న తల్లిదం డ్రులను వృద్ధాప్యంలో అండగా ఉండి వారిని ప్రేమతో చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరం శ్రీనివాసరెడ్డి,నాతాల మోహన్‌రెడ్డి,వెంకటరె డ్డి,దేవరం నర్సి రెడ్డి,రాంరెడ్డి,సంజీవరెడ్డి,దేవరం రాంరెడ్డి,పుల్లారెడ్డి,రామనర్సి ంహారెడ్డి,వెంకటరెడ్డి,అభిషేక్,ప్రవీణ్,సాయి,మ వాందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తులు ఇవ్వాలి

మేళ్లచెరువు జూన్ 15 ప్రభాతవార్త

స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో ఆదివారం మండల వ్యవసాయాధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులంతా కొత్త ప ట్టాదార్ పాస్ పుస్తకములు పొందిన వారు రైతు భరోసా పథకం కోసం స్థానిక ఏఈవోలకు దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. పట్టాదార్ పాస్‌పుస్తకము, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా పాస్ పుస్తకముల జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జతపరచాలని ఈనెల 20వ తేదిలోపులో రైతులంతా దరఖాస్తులు అందజేయాలని అన్నారు. ఇంకా వివరములు కావలసిన వారు మండల వ్యవసాయాధికారి సెల్‌ః 8977755707, మేళ్లచెరువు ఏఈవో మొర్రిమేకల వీరనాగరాజు సెల్‌ః 8184985074, కందిబ ండ ఏఈవో సతీష్, సెల్‌ః 9182109308, రామాపురం ఏఈవో నరేష్‌గౌడ్ సెల్‌ః 8498822107 సెల్‌ఫోన్ల ద్వారా అన్ని గ్రామాల రైతులు వివరాలు తెలుసు కోవచ్చని వివరించారు.




## మృతి చెందిన కుటుంబాలను బిజేపీ నేతల పరామర్శ

నేరేడుచర్ల జూన్ 15 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఇటీవలఅనారోగ్యంతో మృతి చెందిన కొమ్మగాని రాములు, మల్లికంటి గోపయ్య, ఆవుల కృష్ణయ్య కుటుంభ సభ్యులను ఆదివారం బిజేపీ పార్టీ నాయకులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంభ సభ్యులకు 25 కేజీల బియ్యం పంపిణీ చేశారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేయాలని కోరారు. మానవత్వంతో ముందుకు వచ్చి ఈ కుటుంభ సభ్యులకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, జిల్లా నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఆఫీస్ ఇంచార్జ్ దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

చింతలపాలెం(ప్రభాత వార్త) జూన్ 15:



ౖతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ శశాంక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులందరూ ఈ నెల 5 వ తేదీ వరకు కొత్తగా భూమి కొనుగోలు చేసిన, పేర్లు మార్పిడి చేసుకున్న వారందరూ రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు ఈ నెల 20వ తేదీ వరకు తీసుకుంటారన్నారు. దరఖాస్తు కోసం పట్టా పాస్ బుక్కు, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, బ్యాంక్ సేవింగ్ అకౌంట్ జతపరచి చింత్రియాల, చింతలపాలెం, దొండపాడులోని రైతు వేదికలలో అందజేయాలని, ఆయా క్లస్టర్లకు చెందిన ఏఈఓ లు అందుబాటులో ఉంటారని తెలిపారు..

## నేడు రైతు వేదికల లో వీడియో కాన్ఫరెన్స్

నేరేడుచర్ల జూన్ 15 ప్రభాతవార్త

నేరేడుచర్లమండలంలోని కల్లూరు చిల్లపల్లిలో రైతు వేదికల లో ఈనెల 16న సోమవారం నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి జావేద్ ఆదివారం తెలిపారు, సాయంత్రం 4 గంటలకు దిర్శించర్ల.చిల్లేపల్లి కల్లూరు రైతు వేదికలలో రైతు భరోసా కార్యక్రమముపై ముఖ్యమంత్రిసందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షి ంచడానికి ఏర్పాట్లు చేసినట్లు రైతులం దరూ వీడియో కాన్ఫరెన్స్ రైతు వేదికల లో పాల్గొని సందేశాన్ని వినాలని కోరారు

## బిజెపి పట్టణ కమిటీ ఎన్నిక



హుజూర్ నగర్ టౌన్, జూన్ 15, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అధ్యక్షతన పట్టణ పార్టీ సమావేశం ఆదివారం నిర్వహించారు పట్టణ కమిటీ నాయకత్వము, కార్య వర్గ ఎన్నిక జరిగింది. పట్టణ బిజెపి కమిటీ ఉపాధ్యక్షులు గా విజయ్ పైడి మర్రి, కొల్లోజు నాగేంద్రచారి లు ప్రధాన కార్యదర్శిగా గుండా గోపి, కార్యదర్శు లుగా గుగులోతు రవి, చుక్కా హరీష్ లు కార్యవర్గ సభ్యులు యల్లావుల సోమరాజు పంగా రమేష్, భైరు సతీష్, బల్వంత్ సింగ్, పులి నరసింహ, బత్తుల ఉపేందర్, గుండా నాగ రాజు, కామళ్ళ వంశీ, అయిల సిసింద్రీ, రంగనాథ్ లను నియ మించా రు. కార్యక్రమంలో భాగంగా భారతీ య జనతా పార్టీ టౌన్ అధ్యక్షులు కొండా హరీష్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ కమిటీ తక్షణం అమల్లోకి వస్తుందని అన్నారు. నూతనం గా ఎన్నికైన




# రికార్డుల్లో అక్రమంగా భూమి నమోదు పై న్యాయం చేయాలి

## బాధిత రైతు గంగు పాపిరెడ్డి వేడుకలు

రాజాపేట జూన్ 15 ప్రభాతవార్త

తనకు వారసత్వంగా సంక్రమించిన భూమిని చిలువేరు యాకోబ్ రెడ్డి చిలువేరు విజయ చిలువేరు రాజశేఖర్ రెడ్డి లు అక్రమంగా రెవెన్యూ రికార్డులలో నమోదు చేసుకున్నారని బాధితుడు గంగు పాపిరెడ్డి న్యాయం కోరుతూ కలెక్టర్ ను కోరుతున్నారు. ఆదివారం ఆయన ప్రతివాదులైన చిలివేరు యాకూబ్ రెడ్డి, విజయ, రాజశేఖర్ రెడ్డి చేసిన పొరపాట్ల గూర్చి వివరించారు. రాజాపేట మండలంలో చల్లూరు గ్రామంలో ప్రతివాదులకు అనుకూలంగా, ఏ.పి. రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పి. పి. బి. చట్టం, 1971 యొక్క యూ/ఎస్ 5 (5) సెక్షన్ 5 (5) ప్రకారం సర్వే.నెం. 13/ఏ/1. సర్వే.నెం.16/ఏ ఏ/1, 491/, 512 లోని భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులలో చేసిన ఎంట్రీలను మొత్తం ఏసీ.6.20 జీ. టి. ఎస్. మేరకు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ, స్టే ఆర్డర్ల కోరుతూ పిటిషనర్ దాఖలు చేసిన అప్పీలు పిటిషన్ వివరాలు తెలిపారు. దాఖలు చేసిన పత్రాలను పరిశీలించిన తర్వాత, పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు విన్న తర్వాత, ఈ కోర్టు తహశీల్దార్ ప్రొసీడింగ్ నెం.229/2014, 2014 జూన్ 18వ తేదీ సస్పెండ్ చేస్తూ స్టే మంజూరు చేసిందని, భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డులలో చేసిన ఎంట్రీలను మార్చడంపై స్టే ఇచ్చిందని అందుకు సంబంధించిన ఉత్తర్వు కాపీలను అందజేశారు. ఈ కేసు విచారణను 2020 ఫిబ్రవరి 15వ తేదీ కు వాయిదా వేయ బడిందన్నారు. రాజాపేట మండలం తహశీల్దార్ రికార్డులను సమర్పించి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిందని పాపిరెడ్డి చెప్పారు. 1 నుండి 3 వరకు ఉన్న ప్రతివాదులు పైన పేర్కొన్న తేదీన స్వయంగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కావాలని ఆదేశించారు. చల్లూరు రెవెన్యూ పరిధిలోని 6 ఎకరాల 20 గుంటల భూమి విషయం కోర్టులో కేసు ఉన్నందున భూమి దున్న కుండా ఆదేశాలు జారీ చేయాలని పాపిరెడ్డి జిల్లా కలెక్టర్ ను లి ఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పలు సర్వే నెంబర్లలో 6 ఎకరాల 20 గుంటల భూమి తన తల్లి యొక్క తండ్రి చిలువేరు నారాయణరెడ్డి నుండి తల్లికి వారసత్వంగా సంక్రమించిందని వివరించారు. అట్టి భూమిని చిలువేరు యాకూబ్ రెడ్డి, చిలువేరు విజయ, చిలువేరు రాజశేఖర్ రెడ్డి లు అధికారులకు తప్పుడు ధృవపత్రాలు చూపించి మోసపూరితంగా రెవెన్యూ రికార్డుల్లో వారి పేర్లను అక్రమంగా నమోదు చేసుకున్నారని ఆరోపించారు. అట్టి విషయంపై రెవెన్యూ డివిజన్ మెజిస్ట్రేట్, రెవెన్యూ డివిజన్ ఆఫీస్ భువనగిరి, కోర్టులో తాను అప్పీలు చేసుకున్నట్లు వ్యా ర్వ వ రా లు విచారించిన కోర్టు తా వా ని ల్దా ర్ ప్రొ సీ డిం గ్



ఉత్తర్వులపై స్టే విధిస్తూ తన పక్షాన ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా ఆలేరు కోర్టులో కేసు నమోదై పెండింగ్ లో ఉందని వివరించారు. అట్టి భూమి విషయంపై రెవెన్యూ డివిజన్ మెజిస్ట్రేట్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ఆలేరు కోర్టులో స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ కేసులు పెండింగ్ లో ఉన్నప్పటికీ చిలువేరు యాకోబు రెడ్డి, చిలువేరు విజయ, చిలువేరు రాజశేఖర్ రెడ్డిలు భూమిని అక్రమంగా దున్నుతున్నారని ఉత్తర్వులను పట్టించుకోవడం లేదని ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు ఈ విషయంపై వెంటనే స్పందించి భూమిని దున్నకుండా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ను ఫిర్యాదు ద్వారా కోరినట్లు చెప్పారు. అక్రమంగా రికార్డులు భూమి నమోదు చేసుకున్న వారిపై పెట్టవలసిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని గంగు పాపిరెడ్డి కోరారు.

## ప్రధాని నరేంద్ర మోది ప్రజా అభీష్ట నాయకుడు;

ఆలేరు జూన్ 15 ప్రభాతవార్త



భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రజలకు సూపరి పాలన అందిస్తున్న ప్రజా అభీష్ట నాయకుడని బిజెపి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి క్రిష్ణ, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం శారజపేట లో నిర్వహించిన వికసిత భారత్ రచ్చబండ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 ఏళ్ల మోడీ పాలనలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు దేశంలో ప్రవేశపెట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదని అన్నారు. దేశ భద్రత తో పాటు ఆర్థిక అభివృద్ధి మోది ప్రధానిగా ఉన్న 11 ఏళ్లలోనే జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేషత్వం అమరేందర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ లు కల్లెపు యాదగిరి గౌడ్, వడ్డేపల్లి కిషన్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన, మండల కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్, కట్ట అమరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు గాజుల సారయ్య, కాంద్రాజు శ్రీనివాస్, కృష్ణమూర్తి, అంజయ్య, మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి జి పరశురాములు, చింత గింజ భాస్కర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## 12వ, సారి చైర్మన్గా ఎన్నికైన గొల్లపల్లి రాంరెడ్డి

రాజపేట, జూన్ 15 ప్రభాతవార్త



రాజాపేట మండలం జాల గ్రామంలోని పాల సొసైటి చైర్మన్ గా 12 వ, సారి గొల్లపల్లి రామ్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. నూతన డైరెక్టర్లుగా కొన్యాల బాలమని, పల్లె సాయిలు ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జాల మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి , కొన్యాల మల్లారెడ్డి , ఠాకూర్ భీకాం సింగ్, కొన్యాల నరసింహారెడ్డి, కొల్లూరి ఆంజనేయులు, కొల్లూరి కనకయ్య, ముక్కెర సాయిలు, కొండం ప్రభాకర్ రెడ్డి, మొగిలి వెంకటయ్య, కొండ మహేందర్ రెడ్డి, మన కిష్టయ్య, బర్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు. గొల్లపల్లి రాంరెడ్డిని ఈ సందర్భంగా పలువురు సన్మానించి అభినందించారు.

## అవార్డు ఫంక్షన్ లో ఆకట్టుకున్న సామల రేణుశ్రీ పేరిణి నృత్యం

రాజపేట, జూన్ 15 ప్రభాతవార్త




రాజపేటకు చెందిన సామల సురేష్‌వాణిల కుమార్తె సామల రేణుశ్రీ శనివారం సాయంత్రం హైదరాబాదు హైటెక్స్ లో జరిగిన తెలంగాణ గద్దర్ ఫిలిమ్స్ ప్రధాన అవార్డు 2014 2024 సందర్భంగా పేరిణి నృత్యం అందరి ప్రశంసలు అభినందనలు అందుకున్నారు. ఈ గ్రూపు నృత్య ప్రదర్శనలో రేణుశ్రీ అత్యద్భుతంగా చేసిన పేరిణి నృత్యం అందరిని ఆకట్టుకుంది. అలరించింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సినీ గ్రాఫీ శాఖ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, హైదరాబాద్ కలెక్టర్, టిఫడీసీ చైర్మన్ దిల్ రాజు, సినిమా హీరో బాలకృష్ణ, మురళీమోహన్, అల్లు అర్జున్, హీరోయిన్ లు జయసుధ, జయప్రద, సుహాసిని, సింగర్ కోటి, మంగ్లీ, సుమ శ్రీముఖి, డైరెక్టర్లు రైటర్లు, మాస్టర్, పేరుమండ్ల సంతోష్ కుమార్, రేణు శ్రీ తల్లిదండ్రులు సామల సురేష్ వాణి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట, జూన్ 15 ప్రభాతవార్త

రాజాపేట గ్రామం లో రంగళ్ల కవిత చెందగా కుటుంబనికి ఆదివారం జై శ్రీరాం ఫౌండేషన్ 5000 ఆర్థిక సహాయం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమం లో చెలమనపల్లి లక్ష్మన్, సంగం మధు, సంగం, బీర్ల సురేష్, కుడిక్యాల నరేందర్, వేణుగోపాల్, కోయ ఉపేందర్, రాంగాళ్ల శ్రీను, కోయ మధు, కోయ మహేష్, జాన్, రాజు, సమయ్యా, కార్తిక్, జహంగీర్, అఖిల్, హరి, కిరణ్, యాకుబ్ , కాలనీ వాసులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. జైశ్రీరామ్ ఫౌండేషన్ను పలువురు అభినందించారు



## చల్లూరు రోడ్డుపై గుంతలు పూడ్చిన బొంతు

రాజాపేట, జూన్ 15 ప్రభాతవార్త

ం పొట్టిమర్రి చల్లూరు రోడ్డుపై ఉన్న గుంతలను ఓబిసి మండల శాఖ అధ్యక్షులు బొంతు సుధాకర్ ఆదివారం సొంత డబ్బుతో పూడ్చివేసి ప్రజలకు ఇబ్బందులు లేని ప్రయాణాన్ని ఏర్పాటు చేశారు. పొట్టిమర్రి నుండి చల్లూరు వరకు పలుచోట్ల గుంతలు ఉండడంతో గ్రామ ప్రజలు రాత్రి వేళలో ఇబ్బందులు పడుతూ పలుమార్లు కొంతమంది వాహనదారులు కింద పడటంతో సుధాకర్ సొంత ఖర్చుతో గుంతలు పూడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో బడే ఎల్లయ్య, భీమగాని బాల నరసయ్య, మునిగడప కనకయ్య, చెక్కూరి గౌరయ్య, గంగు రాజిరెడ్డి, శాగ నవీన్, బొడ్డు సురేష్, కొండపాక మధు, గుంటి నరేష్, గ్రామ ప్రజలు గంగు జలంధర్ రెడ్డి, బైకన్ బీరప్ప. పోతరాజు మల్లేశం, గుమ్ముల ప్రభాకర్, ఆముదాల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

తుర్కపల్లి, జూన్ 15 ప్రభాతవార్త

రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి జిల్లా నాయకుడు దొంకెన రాజు గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42!! రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎలా 15 రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తారని అన్నారు. బీసీల రిజర్వేషన్లు కోసం కలిసికట్టుగా కొట్లాడి 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్టీలకు అతీతంగా

## మృతుని కుటుంబానికి వెంకటేష్ సాయం

రాజపేట, జూన్ 15 ప్రభాతవార్త



మండలం దూది వెంకటాపురం గ్రామం లో అనారోగ్యంతో మరణిం చిన బిమగని రాజ య్య కుటుం బాన్ని ఆదివారం ఇరుగ దిండ్ల వెంకటేష్ (ఏసు) పరామర్శించి 5000 రూపాయలు, 50 కిలోల బియ్యం సహాయం చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరుగదిండ్ల వెంకటేష్ (యేసు) వెంకటేష్ ను పలువురు అభినందించారు

## గంధమల్ల రవి ఆత్మహత్య సి.బి.ఐతో దర్యాప్తు చేపించాలి



రాజపేట, జూన్ 15 ప్రభాతవా ర్త

యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాస గృహంలో ఆత్మహత్య చేసుకున్న గంధమల్ల రవి సంఘటన సిబిఐచే విచారణ జరిపి నిజా నిజాలు బయటపెట్టాలని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో వ్యక్తిగత సహాయకుడిగా పనిచేస్తున్న గంధమల రవి రెండు రోజుల కిందట ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, ఈ ఆత్మహత్య పై బీర్ల ఐలయ్య స్పందించాలన్నారు. ఈ ఆత్మహత్య మిస్టరీ చేదించేందుకు సిబిఐ విచారణ చేపట్టాలని, గంధమల రవి కుటుంబాన్ని ఆదుకోవాలని రాజాపేట మండల టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, జలసాధన సమితి మండల కన్వీనర్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్, పులి చంద్రమౌళి, నాగపురి పుల్లయ్య, గొల్ల రాజయ్య, ఈర్ల నరసయ్య, మాదిశెట్టి ఆంజనేయులు, అంకతి నరసయ్య, బాబు, కానుకృతి, మురళి పాల్గొన్నారు.




# యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది



సూర్యాపేట టౌన్, జూన్, ప్రభాతవార్త:

ృయోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ జీవితములో యోగా నేర్చుకొని ఆనందంగా ఉండాలని ఉంద్రుగొండ గిరి దుర్గం చైర్మెన్ డాక్టర్ ఊర రామమూర్తి తెలిపారు.ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడపాపిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ముందస్తు 11 వ అంతర్జాతీయ యోగ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లోమానసిక, శ్వాసకు సంబంధించిన చాలామంది ఇబ్బంది పడుతున్నారు ప్రతి వ్యక్తికి వ్యాయామం గాని యోగా గాని చేయడం ద్వారా కండరాలు కదలిక వచ్చేసి శ్వాసకు సంబందించిన ఇబ్బంది లేకుండా శరీరంలోని ప్రతి రక్త కణాలకు రక్త ప్రసరణ జరుగుతుందని చెప్పడం జరిగింది. ధ్యానం చేయడం ద్వారా కూడా ప్రశాంతత ఏర్పడుతుందని సమ బ్యాలెన్స్ తో ఆరోగ్యంగాఉండగలుగుతామని,సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే ఏ పని అయిన సంతోషంగా చేసుకోగలుగుతామని తెలిపారు. మొదట మనం తర్వాత కుటుంబం తర్వాత గ్రామం, పట్టణం, రాష్ట్రం దేశం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య వంత మైన దేశంగా ఏర్పడుతుందని తెలిపారూ .మనకు సంపాదనే ముఖ్యం కాకుండా ఆరోగ్యాన్ని సైతం సంపాదించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా యోగ సాధకులు ఆసనాలతో, లాఫింగ్ తో, ఆనందతాండవంతో, సూర్య నమస్కారాలు, యోగ డాన్స్ చేస్తూ సంతోషపరచడం జరిగినది. ఈ కార్య క్రమంలో దంత వైద్యులు నిర్మల్ కుమార్, ఆయుర్వేదిక్ ఆయుష్ శాఖ అధికారి రాంప్రసాద్, సంత్ నిరంకార్ సంస్థ సూర్యాపేట అధ్యక్షురాలు కడారీ సరళ యోగ గురువు చాడ పాపిరెడ్డి తో పాటు సాధకులు భాస్కర చారి,సుదర్శన్ రెడ్డి,సుధాకర్, శేఖర్, మల్లారెడ్డి, గోరంట్ల శ్రీనివాస్, మమత, కళ్యాణి జ్యోతి,మంజుల, పద్మ, సుజాత, శ్రీదేవి, దివ్య, ఉమా, రజిత, బాణాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి మురళీకృష్ణ, ధనలక్ష్మి ్మ, అనిత, కవిత, కృష్ణారెడ్డి,అశోక్ రెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి



.సూర్యాపేట టౌన్, జూన్ 15, ప్రభాతవార్త

:గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలను వినియోగించుకొని ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గాయత్రి బ్యాంకు 65 వ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు ఈ బ్యాంకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. బ్యాంకు అందిస్తున్న భీమ సౌకర్యాలను వినియోగించుకోవాలని, నగదు రహిత సేవల మూలంగా ప్రజలకు కలిగే ప్రయోజనాలు,సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు,విద్యా రుణాలు, వాహన రుణాలు మొదలైనవి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీలా మహదేవ్, తెలంగాణ రాష్ట్ర టెక్స్ టైల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గండూరి శంకర్, శ్రీరామ్ సేవ ట్రస్ట్ అధ్యక్షులు తోట శ్యాంప్రసాద్, ఐఎంఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆనంద్ దండ్గే, కిరాణం ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులు వెన్నె రామచంద్రారెడ్డి, వ్యాపారవేత్త తోట సీతారాం ప్రసాద్, బ్యాంక్ మేనేజర్ తాడేపల్లి రవికుమార్, రీజినల్ హెడ్ శ్రీనివాసులు, లక్షి ్మ, తిరుపతి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆయుష్ పెంచుకోవచ్చు



.సూర్యాపేట టౌన్, జూన్15, ప్రభాతవార్త:

ప్రతిరోజు విధిగా యోగా చేసినట్లయితే జీవితకాల ఆయుష్షును పెంచుకోవచ్చునని ప్రముఖ డాక్టర్ ,గిరిదుర్గం చైర్మన్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు . ఆదివారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం నిర్వాహకులు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఆయన పాల్గొని మాట్లాడారు. యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. యోగాని ప్రపంచ దేశాలు సైతం గుర్తించేలా చేసిన ఘనత భారతదేశానికే దక్కిందన్నారు. నేటి యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరు వ్యాయామం, యోగా వంటి వాటిని ఆచరిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చాడ పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో శరీరంలోని ప్రతి అవయవానికి ప్రత్యేక డాక్టర్ ఉన్నాడని దేహానికి మొత్తం డాక్టర్ యోగా అని స్పష్టం చేశారు. ఎన్నో దీర్ఘకాలిక రోగాలకు శాశ్వత పరిష్కారం యోగాతోనే సాధ్యమన్నారు. చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు యోగాను నేర్చుకోవాలని తపన రావడం అభినందనీయం అన్నారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాలలో సైతం యోగాకు ప్రత్యేకమైన సమయాన్ని కేటాయించడం యోగా ప్రాముఖ్యత ఏంటో తెలుస్తుంద న్నారు. సంతోషాన్నికి మించిన ఆరోగ్యం లేదని ప్రతి ఒక్కరూ నిత్యం సంతోషంగా ఉండేలా ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో సంత్ నిరాకర్ జిల్లా ఇన్చార్జి కడారి సరళ దేవి, వూర గాయత్రి, వెంకటరెడ్డి ,భాస్కర చారి ,సుధాకర్, శ్రీనివాస్, లింగయ్య ,మమత, లక్ష్మీ ్మ ,కళ్యాణి, సరిత పాల్గొన్నారు.

## పంతం సర్వయ్య సుభద్ర కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

.నూతనకల్. జూన్ 15 ప్రభాతవార్త..



. మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామానికి పంతం సర్వయ్య సుభద్ర లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన ఎక్సైజ్ సీఐ బిక్కి గురవయ్య ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు మృతి చెందడంతో అనాథలైన పిల్లలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కందాల శంకర్ రెడ్డి బొజ్జ శ్రీనివాస్ సైదులు తిరుమలేశు విజయ్ వెంకట్ రెడ్డి రాఘవులు వెంకన్న పరమేష్ లింగయ్య మల్లయ్య రమేష్ మారమ్మ నాగేశ్వరరావు శ్రీరాములు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కరానికై రెవెన్యూ సదస్సులు

మాడుగులపల్లి, జూన్ 14ప్రభాత వార్త

మండలంలో, చివరి రోజైన సోమవారం నాడు, కల్వల పాలెం, గోపాల పురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నందున, ఆయా గ్రామాలకు చెందిన, రైతులు భూ సమస్యల పరిష్కారానికి, సదస్సులలో పాల్గొని, దరఖాస్తులు చేసుకోవాలని, గతం లో ధరణి పోర్టల్ ఉన్నప్పుడు, అనేక సమస్యలకు పరిస్కారం చూపలేదని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముక్యంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం ద్వారా సమస్యలకు పరిష్కారం చూపుతుందని, అందుకోసమే తహసీల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సుల లో పాల్గొని భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోవాలని కోరిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత కాయల సురేష్ యాదవ్,మండల రైతులకు, ప్రజలకు ప్రకటనలో తెలిపారు.



## నూతన రజక కమిటీ ఎన్నిక

తిరుమలగిరి, జూన్ 15 ప్రభాతవార్త:



తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో రజకులు నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మండల కమిటీలో అధ్ యక్షులుగా పులిమామిడి సోమయ్య, ఉపాధ్యక్షులుగా ఓడపల్లి సోమ నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా పులిమామిడి వెంకన్న, సహాయ కార్యదర్శిగా దామెర జల్లయ్య, కోశాధికారిగా పోరెల్ల వెంకన్న, ప్రచార కార్యదర్శిగా సట్టు నరసయ్య , గౌరవాధ్యక్షులుగా అమన గంటి నరసయ్య , ముఖ్య సలహాదారులుగా పోరెల్ల లక్ష ్మయ్య, బోనగిరి ముత్తయ్య, మెతుకు అంజయ్య కార్యవర్గ సభ్యులుగా మడి పెద్దియాకన్నా, నల్లతీగల శేషగిరి, పాలెపు వెంకన్న, దామెర నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మోతె జూన్15 ప్రభాత వార్త.

.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1992 1993 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ను కుటుంబ సభ్యులతో కలిసి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను వారు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాధా మాధవ్ షాపింగ్ మాల్ బంపర్ డ్రా విజేతలకు బహుమతులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలోని రాధా మాధవ్ షాపింగ్ మాల్ వారి వార్షికోత్సవ సందర్భంగా వినియోగదారులకు బంపర్ డ్రా బహుమతులను ఆదివారం పద్మనాయక కళ్యాణ మండపంలో రాధా మాధవ్ యాజమాన్యం రాజూరి వాసుదేవరాయలు, వంశీ ఆధ్వర్యంలో గురు స్వామి రావ విద్యాసాగర్ చేతుల మీదుగా బంపర్ డ్రా నిర్వహించారు . మెగా బంపర్ డ్రా ద్వారా ఏడుగురికి బహుమతులను అందజేశారు మొదటి బంపర్ డ్రాగ రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనాన్ని అందజేశారు. రాధా మధు షాపింగ్ మాల్ లో కొనుగోలు చేసిన దుస్తులపై ప్రతి వినియోగదారుడికి ఒక కూపన్ అందజేసి ప్రతిరోజు డ్రా నిర్వహించి మెగా బంపర్ డ్రా బహుమతులను అందజేశారు.



## బాధిత కుటుంబాల పరామర్శ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని దావారం, వల్లంపట్ల గ్రామాలలో ఆకస్మికంగా మరణించిన కుటుంబాలను బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి ఆదివారం పరామర్శించారు. వల్లంపట్లలో సట్ట పర్శరాములు ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను, చిన్నారులను ఓదార్చి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. దాచారం గ్రామంలో బర్ల నర్సవ్వ అకస్మాత్తుగా చనిపోగా కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో బోయిని రంజిత్,కర్ల అరుణ్,పిట్టల అశ్విని,కర్ల తిరుపతి,మందాల నరేందర్,జంగిటి బాబు, కొండికొప్పుల కరుణాకర్, జంగిటి చింటు, నల్లగొండ దేవవ్వ,దండవేని రజినీకాంత్, పయ్యావుల నవీన్, కంచి మహేందర్,ఎల్లెంకి శ్రీనివాస్, పిండి శ్రీనివాస్ రెడ్డి, గోవరవేని శ్రీనివాస్,ఉప్పల జీవన్ రెడ్డి, పొన్నం కృష్ణ,బర్ల రాజయ్య, కట్కూరి ప్రభాకర్,గజ్జల బలలింగం, మాట్ల దేవయ్య, నల్లగొండ బాలయ్య, నల్లగొండ. వెంకటేష్ పాల్గొన్నారు.

## పత్తికుంటపల్లిలో పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



పిల్లా పాపలను సల్లంగా చూడు తల్లి అంటూ మండలంలోని పత్తికుంటపల్లిలో గ్రామస్తులు పోచమ్మ తల్లికి ఆదివారం పెద్ద ఎత్తున ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. డప్పు చప్పులతో ప్రతి గడప నుంచి మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని శివసత్తుల నృత్యాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జుట్టు శేఖర్, వినోద్, మహేందర్, రమేష్, మధు, భాస్కర్, నరేష్, నవీన్, లక్ష్మణ్, సురేష్, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎయిమ్స్ లో అత్యవసర సేవలను అందించాలి

బీబీనగర్, జూన్ 15 ప్రభాతవార్త:




ఎయిమ్స్ ఆస్పత్రిలో అత్యవసర సేవలను అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండలంలోని బట్టుగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన సిపిఐ మండల 3 మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ఎయిమ్స్ ఆస్పత్రిలో అత్యవసర చికిత్స కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని, రోగులకు పరీక్షల పేరిట ఆలస్యం చేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులు అవస్థలు పడుతున్నారని, ఆసుపత్రి మెయింటెనెన్స్ చేయడంలో ఇబ్బందులను తొలగించి వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మూసి నీటిని శుద్ధికరించి రైతాంగానికి మంచినీటినిఅందించాని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బునాది గాని ఫిలాయిపల్లి కాలువలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. మూసి కాలువలపై బ్రిడ్జిలను వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కాశపాక దయాకర్, సహాయ కార్యదర్శి సార కృష్ణ, నాయకులు కోరే సాయికుమార్, కోరే మంగమ్మ, కోరే అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట టౌన్, జూన్ 15, ప్రభాతవార్త:

998 1999 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. సిద్ధార్థ ఉన్నత పాఠశాల లో చదువుకున్న విద్యార్థులంతా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా పాత రోజులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించి , పాదాభివందనాలు చేశారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ 26 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో తమ ముందుకు రావడం, సన్మానించడం శుభ పరిణామమని కొనియాడారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంతకుముందు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ గురువులు బోధించిన చదువులు, ఆశీస్సుల కారణంగా తామంతా ఉన్నత స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతరావు, సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, కె సత్యనారాయణ, కుశలవ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ లతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లా సమీకృత కార్యాలయ భవనం (కలెక్టరేట్) లో సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్య క్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు వివిధ సమస్యలపై వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా సోమవారం ప్రజావాణి కార్యక్రమం ను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో విడత అడ్మిషన్ల ప్రారంభం

గంభీరావు పేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ మొదలైనట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడత అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని కోరారు. దోస్త్ నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే కళాశాలకు వచ్చి హెల్ప్ లైన్ సెంటర్లో పరిష్కారం పొందగలరని సూచించారు. కళాశాలలో దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుందని తెలిపారు.డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీ కొరకు మూడవ విడతలో భాగంగా జూన్ 13వ తేదీ నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని, చివరి తేదీ ఈ నెల 19న నిర్ధారించడం జరిగిందన్నారు. ఇక ఈనెల 30వ తేదీ నుండి మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

## ఘనంగా మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య బర్త్డే వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు,యువకులు కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడి అంతయ్య నిండు,నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి రాజకీయంగా మరింత ఎదిగి ప్రజలకు సేవ చేయాలని యువకులు ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా అంతయ్య మాట్లాడుతూ 25 సంవత్సరాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని,రాజకీయాల్లో ముందుకు వెళ్తున్నానంటే మండల ప్రజల,తంగళ్ళపల్లి ప్రజానీకం ఆశీస్సులతో నిత్యం ప్రజలకు సేవ చేస్తున్నానని పేర్కొన్నారు.బర్త్డే విషెస్ తెలిపిన పార్టీ శ్రేణులకు,నాయకులకు,యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆసాని శ్రీకాంత్ రెడ్డి,మోతె మహేష్ యాదవ్,కడారి నవీన్ రెడ్డి,చందు,దోర్నాల నవీన్ రెడ్డి,పవన్ రెడ్డి,సా యి,ప్రణయ్,ప్రశాంత్,వేణు,శివ,గణేష్,రాజు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ విభాగంలో ఆగని డిప్యూటేషన్ల లొల్లి

**నిబంధనలకు నీళ్లు వదులుతున్న ఇంజనీరింగ్ అధికారులు**

**ఒక్క ఏఈకి రెండేసి సబ్ డివిజనల్ పరిధిలో కొలువులు**

**భారీ ఎత్తున బేర సారాలు సాగుతున్నాయన్న ఆరోపణలు**

**దొడ్డి దారిన ఇష్టానుసారంగా అక్రమ డిప్యూటేషన్లు**

**కీలకంగా చక్రం తిప్పుతున్న అధికారిపై ఎసిబి నజర్..!**

భువనగిరి - ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. జిల్లాలో ఆయా సబ్ డివిజన్‌లో పనిచేసే ఇంజనీర్ల డిప్యూటేషన్లు అడ్డగోలుగా చేస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. నిబంధనలకు తిలోదకాలిస్తున్న ఇంజనీర్‌లో అక్రమ డిప్యూటేషన్లపై శాఖా అధికారులు ఇదెక్కడి చొద్యమంటూ నోరెళ్ల పెడుతున్నారు. ఇష్టానుసారం పంచాయతీ ఇంజనీర్ విభాగం ఉన్నత అధికారులు చేస్తున్నత్న అక్రమ డిప్యూటేషన్ల వెనుక జరుగుతున్న అరాచకం ఏమిటని చర్చ జోరుగా సాగుతుంది. డిప్యూటేషన్లపై విధులు నిర్వహిస్తున్న కొంత మంది ఏఈలు వాస్తంవంగా వారు నిర్వహించే సబ్ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న మండలాల్లో ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహించకుండా వేరే సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో అక్రమ డిప్యూటేషన్లపై విధులు నిర్వహిస్తున్న వైనంపై జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో పనిచేసే ఒకంత మంది ఉద్యోగులు సైతం తప్పుపడుతున్నారు. అక్రమ డిప్యూటేషన్ వెనుక చక్రం తిప్పుతున్న పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఓ కీలక అధికారి వ్యవహారం రోజు రోజుకు వివాదాస్పదంగా మారుతుంది. సదరు అధికారి పెద్ద మొత్తంలో అక్రమ డిప్యూటేషన్లకు వీరు సాదారణ కుదుర్చుకుని దొడ్డి దారిన నిబంధనలకు విరుద్దంగా అక్రమ డిప్యూటేషన్లు వేరు వేరు సభ్యులు విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేస్నుత్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. డిప్యూటేషన్లపై విధులు నిర్వహించే ఏఈలు వారి పరిధిలోని సబ్ డివిజన్ కేంద్రాల్లోని మండలాల్లో ఖాళీగా ఉన్న మండలాల్లో ఇంచార్జిలుగా విధులు నిర్వహించకుండా ఇతర సభ్యులతో ఇంచార్జి ఏఈలుగా విధులు నిర్వహించేందుకు ఉత్తర్వుల్లో పొందుతున్న వైనం జీర్ణించుకోలేని కొంత మంది ఆ శాఖా అధికారులు నేరుగా రాష్ట్ర స్థాయి ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ అక్రమ డిప్యూటేషన్ల గోల వెనుక జరుగుతున్న బేరసారాల వ్యవహారం ఈ నోట ఎసిబి అధికారులకు చేరడంతో బదిలీల పర్వంలో చక్రం తిప్పుతున్న సదరు కీలక అధికారిపై ఏసిబి ఈదికాఇరులు కన్నేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరు విభాగం పర్యవేక్షణలో ఆరు సబ్ డివిజన్ కేంద్రాలు కొనసాగుతున్నాయి. వీటి పర్యవేక్షణలో జిల్లా పరిధిలోని 17 మందలాల పరిధిలో గల గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. జిల్లాలోని ఆరు సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఆలేరు నియోజవకర్గంలో యాదగిరిగుట్ట, ఆలేరు సబ్ డివిజనల్ కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా జిల్లాలోనే అతి పెద్ద నియోజవకర్గం అయిన ఆలేరు నియోజకవర్గంలో 8 మండలాలు ఉండగా ప్రస్తుతం నలుగురు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఏఈఈలు మాత్రమే ఉండగా మిగిలిన నాలుగు మండలాలు ఇంచార్జి ఎఈఈల పర్యవేక్షణలో పనులు కొనసాగుతున్నాయి. ఇక్కడే అసలు సమస్య ఎదురవుతుంది. ఆలేరు నియోజవకర్గంలో రూ.కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేయించడంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముందు వరుసలో ఉండటంతో ఇతర ప్రాంతల నుంచి ఏఈలు ఆలేరు నియోజకవర్గంలో పూర్తి స్థాయి బాధ్యతలతో డిప్యూటేషన్లపై విధులను నిర్వహించేందుకు ఉన్నతాధికారుల నుంచి ఆదేవాలు పొందినప్పటికీ ఏళ్ల తరబడి నుంచి రెండు, మూడు మండలాలను వేర్వేరు సబ్ డివిజన్ కార్యాలయాల పరిధిలో ఇంచార్జి ఏఈఈలుగా తిష్టవేసిన అధికారులే అడ్డుకట్ట వేసే స్థాయికి ఎదిగారంటే జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగంలో డిప్యూటేషన్లపై చక్రం తిప్పే అధికారి హస్తం ఏ మేరకు ఉందో స్పష్టంగా తేటతెల్లమౌతుంది. అసలే డిప్యూటేషన్లపై విధులు నిర్వహించే ఏఈలు వారి పని చేసే సబ్ డివజిన్ కార్యాలయం పరిధిలో గల మండలాల్లో ఖాళీగా ఉంటే అదనంగా ఇంచార్జి బాధ్యతలు నిర్వహించవచ్చు. కానీ వారు పనిచేసే సబ్ డివిజనల్ పరిధిలోని మండాల్లో ఇంచార్జి బాధ్యతలు ఏళ్ల తరబడి నుంచి నిర్వహిస్తున్న తీరు పట్ల అనేక ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కాగా నియోజవకర్గం అభివృద్ధి చేసేందుకు నిరంతరం స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులను మంజూరు చేయిస్తుంటే ఒకే ఇంచార్జి ఏఈ రెండు, మూడు మండలాల్లో విధులు నిర్వహిస్తుండటంతో ఆశించిన స్థాయిలో పనులు మందుకు సాగకపోవడమే కాకుండా నాణ్యత ప్రమాణాలు లోపిస్తున్నాయన్న విమర్శలు లేకపోలేదు. పూర్తి స్థాయి అదనపు బాద్యతలతో ఆలేరు నియోజవకవర్గంలో విధులు నిర్వహించడానికి ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న ఏఈలను ఆలేరు నియోజకవర్గానికి రాకుండా చక్రం తిప్పుతున్న వ్యవహారంపై ఆశాఖ ఉన్నతాధికారులు నిగుగతేల్చే పనిలో నిమగ్నమైటన్లు తెలుస్తుంది. కనీసం నిబంధనలకు విరుద్దంగా వేరు వేరు సబ్ డివిజనల్ పరిదిలోని మండలాల్లో విధులు నిర్వమించేలా ఉత్తర్వులు జారీ అవుతున్నా సబ్ డివిజనరల్ స్థాయిలో పర్యవేక్షణ చేసే అధికారికే సమాచారం లేకుండా పోతున్న తిరుపట్ల అనేక రకాలుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా జిల్లా పరిధిలో ఆలేరు నియోజవకర్గం శర వేగంగా అభివృద్ధి చెందే దిశలో ముందుకు సాగుతుంటే డిప్యూటేష్లపై వచ్చి ఒకే ఏఈ రెండు సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో ఇంచార్జి ఏఈలుగా విధులు నిర్వహిస్తున్న వారిపై డివిజన్ స్థాయి అధికారి పర్యవేక్షణ లేకుండా పోయినట్లు కన్పిస్తున్నాయి. దీనికి అంతటి ప్రాధాన కారణం వేతనంతో పాటు అదనంగా వచ్చే గీతం అవకాశాలు ఉండటమేనన్న ఆరోపణలు లేకపోలేదు.

## రవీందర్ కి స్వాగతం పలికిన బండపాలెం నాయకులు.

ప్రభాత వార్త కేతేపల్లి జూన్15

ఈరోజు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లోని కేతేపల్లి మండలం బండెపాలెం గ్రామానికి చెందిన నాయకులు దైద రవీందర్ స్వగృహంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా దైద రవీందర్ ని ఘనంగా పూలమాలవేసి శాలవతో సత్కరించిన బండేపాలెం మాజీ సర్పంచ్ వంగూరి రాము, రాష్ట్ర మాదిగ జేఏసీ నాయకుడు గుర్రం కోటేష్, రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు వంగూరి ప్రసాద్, నకరికంటి అనిల్, పడిదల మురళి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పెద్దవూర జూన్ 15 ప్రభాతవార్త

ఎస్ఎస్సి 2024 2025 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పులిచెర్ల గ్రామం జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహించారు. అందులో భాగంగా ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి మోహన్ రెడ్డి, అంజయ్య, మట్టయ్య, బాలు నాయక్, పుణ్యవతి, సమీమున్, చందూర్ రామ్మూర్తి, విద్యార్థులు భాష పాక ఏడుకొండలు, కామిశెట్టి శంకర్, బొడ్డుపల్లి ఆంజనేయులు, బొడ్డుపల్లి సైదులు, జానీ, ఎల్లయ్య, విక్రమ్, సైదులు, రవి, ముత్యాలు, వెంకటరెడ్డి, జానీ, అంజి, శంకరయ్య, సునీత, రాదా, గుల్షన్,కవిత, సరిత, పద్మ, స్వాతి, ప్రసన్న, లావణ్య ఇతర విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.






## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

చౌటుప్పల్, జూన్ 15 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం స్టేజి వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయాలకు గురయ్యారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు బూక్యా మహేష్ తన స్నేహితులైన గోవు అనుష, గజ్జల గోపాలకృష్ణ, తన్మయిలతో కలిసి వనస్థలిపురం నుంచి విజయవాడ అమ్మవారి దర్శనం కోసం కారులో వెళ్తున్నారు. లక్కారం వద్దకు రాగానే అదే వైపు వెనుక నుంచి వచ్చిన బిఎస్సీఆర్ ట్రావెల్స్ బస్సు అతి వేగంగా వచ్చి కారును వెనుకనుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు వెనుకబాగం పూర్తిగా దెబ్బతిన్నది. కారులో ఉన్న అనుష, గోపాలకృష్ణ, తన్మయిలు గాయాలకు గురి కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బూక్యా మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ యాదగిరి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి



చౌటుప్పల్, జూన్ 15 ప్రభాతవార్త

పద్మశాలీలు సంఘటితమై రాజకీయంగా రావాల్సిన వాటా కోసం ఉద్యమాలను నిర్వహించాలని పలువురు పద్మశాలి కుల సంఘం నాయకులు పేర్కొన్నారు. నేలపట్ల పద్మశాలి కుల సంఘం ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకుని రాజకీయంగా తమ సత్తాను మరోసారి చాటుకోవాలన్నారు. ఈ సందర్భంగా భద్రావతి, మద్దెలమ్మ దేవాలయం వద్ద ప్రహరిగోడ, మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ముఖ్య అతిధులుగా నిజాం కళాశాల ప్రొఫెసర్ తడక యాదగిరి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు తడక శ్రీనివాస్, కార్యదర్శి గుర్రం వెంకటేశ్వర్లు, స్థానిక తాజా మాజీ ఎంపిటిసి తడక పారిజాత మోహన్, మాజీ ఉప సర్పంచు తడక రామాంజనేయులు, తడక వెంకటేశం, డిసిసిబి డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, గుర్రం వెంకటేశం, కోడెం రాములు, గోవర్ధన్, చంద్రశేఖర్, శ్రీనివాస్, కోటేశ్వర్, సత్యం, కిరణ్, లింగేష్, శ్రీరాములు, కృష్ణయ్య, నరసింహా, శ్రీనివాసులు, గోవర్ధన్ తదితరులున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల రూరల్, జూన్ 15, ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో గానో ఉపయోగపడుతాయని పలువురు పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన వైద్య ప్రతినిధి గరిషె సురేష్ ఆధ్వర్యంలో జెమ్ కిడ్నీ హాస్పిటల్ హైదరాబాద్ బృందం ఆదివారం ఆగ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలు గ్రామాలకు చెందిన ప్రజలకు ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు పలు రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*బీబీనగర్, జూన్ 15 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి అన్నారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో మోదీ 11 ఏళ్ల పాలన పై ప్రత్యేక కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం సాధించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. మోడీ పరిపాలనలో 11 ఏళ్ల రామ మందిరం కల సహకారమైందని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ లోని ఆర్టికల్ 370 రద్దు, వక్స్ బోర్డ్ సవరణలు, త్రిపుల్ తలాక్, ప్రపంచంలోనే ఆర్థికంగా 10వ స్థానం నుంచి నాలుగో స్థానానికి తీసుకురావడం వంటి అనేక కార్యక్రమాలను మోదీ చేసి చూపించారని అన్నారు.పల్లె గూడెం గ్రామంలబూత్ అధ్యక్షుడు అప్పరెడ్డి సురేష్ రెడ్డి చేతులమీదగా, గ్రామంలోసీనియర్ నాయకుడు ఎల్లంకి విజయ్ భాస్కర్ రెడ్డి,బత్తిని రమేష్ గౌడ్, బార్ల ఐలయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ,మొక్కలు నాటారు. బిజెపి మండల నూతన కమిటీ !!!ప్రధాన కార్యదర్శులుగా కాసుల శ్రీకాంత్ గౌడ్,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులుగా బాలు నాయక్ ,బార్ల ఐలయ్య లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్



సభ్యుడు బోయపల్లిగోపాల్ రెడ్డి, రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షుడు అంబటి తరుణ్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఇంజమూరి ప్రభాకర్,సీనియర్ నాయకులు కొలను లక్ష్మారెడ్డి, పసులాది రామచందర్ అద్వకేట్!!!జగన్మోహన్ రెడ్డి, బిట్ల రవి ప్రదీప్ గౌడ్,తారపల్లి అమర్ లింగం గౌడ్, కుర్మిల భాస్కర్ గౌడ్, బర్ల గణేష్, అఖిల్,!!!మోటే కుమార్, మురళి బుచ్చ వాయిక్ పసులాది!!!శ్రీకాంత్, బీజేపీ పదాధికారులు సీనియర్ నాయకులు భూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిలిం అవార్డు జ్యూరీ సభ్యులుగా ఉత్తమ సేవలందించి డిప్యూటీ సీఎం భట్టి నుండి మెమెంటో అందుకున్న మిర్యాలగూడ వాసి మధు

*మిర్యాలగూడ.జూన్ 15 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు, ఎఫ్డిసి రిటైర్డ్ జనరల్ మేనేజర్ వాకిటి మధుకు ఆదివారం హైదరాబాద్ హైటెక్ సిటీలో జరిగిన గ3ద్దర్ అవార్డ్స్ లో బెస్ట్ జ్యూరీ మెంబర్ గా మెమెంటో, ప్రశంసా పత్రాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మెమెంటోను అందుకున్నారు. ఆయనకు ఉత్తమ జ్యూరీ సభ్యుడిగా ఫిలిం అవార్డు ఎంపికలో ఉత్తమ విధులు నిర్వహించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## వలిగొండ పోలీస్ స్టేషన్ ఎదుట ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత నిరసన

*వలిగొండ జూన్ 15 ప్రభాతవార్త*

:యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అరెస్టును నిరసిస్తూ ఆదివారం సాయంత్రం వలిగొండ పోలీస్ స్టేషన్ ఎదుట ఆలేరు మాజీ ఎమ్మెల్యే సునీత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామంలో గతంలో వైద్య కళాశాలను నిర్మించాలని నిర్ణయించడం జరిగింది. కానీ నేడు ప్రభుత్వం మరో చోటికి తరలించాలని చూస్తుందని దానిని నిరసిస్తూ వెంకటయ్య చేపట్టిన నిరాహార దీక్ష భగ్నం చేయాలని అరెస్టు చేసి వలిగొండ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది దీనిని మేము తీవ్రంగా నిరసిస్తున్నామని అన్నారు. అయితే ప్రభుత్వం వైద్య కళాశాల విషయంలో ఏదో ఒక హామీ ఇచ్చేవరకు వెంకటయ్య నిరసన కొనసాగిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అఫ్రోజ్, మాజీ సర్పంచ్ పనమటి మమత, బల్గూరి నరేష్ రెడ్డి, మోతే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపురం గ్రామంలో మెడికల్ కాలేజీ కోసం ఆమరణ నిరాహార దీక్ష కార్రే వెంకటయ్య

**.దీక్షకు పర్మిషన్ లేదంటూ అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు..గ్రామంలో ఒకింత ఉద్రిక్త వాతావరణం.**

*.యాదగిరిగుట్ట జూన్ 15 ప్రభాతవార్త:*





యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో మెడికల్ కాలేజీ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మల్లాపురం గ్రామంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య... ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 64 లో 183 కోట్లతో మంజూరైన మెడికల్ కాలేజీ,250 పడుకల ఆసుపత్రిని శంకుస్థాపన చేసిన ఈప్పటి వరకు పనులు ప్రారంభించకపోవడంతో మల్లాపురం గ్రామ యువత కొద్ది రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టినప్పటికీ ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించకపోవడంతో మల్లాపురం గ్రామంలో మెడికల్ కాలేజీ కావాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రి వెంకటయ్య ఆమరణ నిరాహార దీక్షలో పాల్గొంటున్నట్టుగా తెలిపారు మెడికల్ కాలేజీ మల్లాపురం గ్రామం వచ్చేంతవరకు దీక్ష విరమించేది లేదని తెలిపారు ...మల్లాపురం గ్రామానికి మంజూరైన మెడికల్ కాలేజీని వేరే గ్రామానికి తరలించాలని చూస్తున్నారని అలా తరలిస్తే చూసు ఊరుకునేది లేదని తెలిపారుఆమరణ నిరాహారదీక్షకు దిగిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య తో సహా పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు.......మెడికల్ కాలేజీ కోసం చేపట్టిన ఆమరణ దీక్షకు మల్లాపురం గ్రామస్థులు,బీఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పిటిసీ తోటకురి అనురాధ,పీఏసీఎస్ చెర్మెన్ ఇమ్మిడి రాంరెడ్డి,తదితర బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు...

# కల్నల్ సంతోష్ బాబు త్యాగం వెలకట్టలేనిది



*సూర్యాపేట జిల్లా. సూర్యాపేట జూన్ 15 ప్రభాతవార్త:*

కల్నల్ సంతోష్ బాబు 5వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల సంతోష్ బాబు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ హాజరై జిల్లా పోలీస్ శాఖ తరపున కల్నల్ సంతోష్ బాబు విగ్రహానికి పూలమాల వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆర్మీ జవాన్ గా విరోచితంగా పోరాడి దేశ రక్షణలో అసువులుభాషారు, వీరి త్యాగం వెలకట్టలేని అన్నారు. వీరి లోటు తల్లిదండ్రులకు, భార్య పిల్లలకు చాలా బాధ కలిగిస్తుంది అయినప్పటికీ దేశ వ్యాప్తంగా కల్నల్ సంతోష్ బాబు త్యాగాన్ని గుర్తించి నివాలర్పించడం, స్మరించుకోవడం ఆ కుటుంబానికి ఓదార్పు అన్నారు. ఆదర్శంగా తీసుకుని దేశ రక్షణకు పౌరులు కృషి చేయాలని అన్నారు. యువత దేశానికి భవిష్యత్తు ఇలాంటి యువత నేడు చెడు వ్యసనాలకు గురై నిర్వీర్యం అవుతున్నారు, యువత కల్నల్ గారి త్యాగాన్ని, ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్నల్ గారు కుటుంబ సభ్యులు, ఆర్మీ అధికారులు, ఆర్మీ జవాన్లు సంక్షేమ సంఘం, వివిధ విద్యార్థులు, పౌరులు, పట్టణ ప్రముఖులు, పోలీసు సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.